జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :333 పేజీలు 8 వెల : 5 శనివారం 26 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
టారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## అమరావతి చుట్టూ భూ బాగోతం




**పదెల్లకు పేదల భూములు కట్టబెట్టే కుట్ర**
**ఏడాది దాటినా సామాన్యుల సమస్యలు పట్టని ప్రభుత్వం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు**

విజయవాడ: ఏడాది పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసమస్యలను పూర్తిగా గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారు చౌకగా కట్టబెట్టాలి, వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్పా మరో పని లేకుండా పోయిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆపార్టీ ఎన్‌టిఆర్‌జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అగ్రనాయకులు విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగడుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ చార్జీల మోత, స్మార్ట్‌మీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 56 మండలాల 'సిఆర్‌డిఎ రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి తప్పా... ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా కూటమి ప్రభుత్వం వదిలేసిందని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పని తీరును పరిశీలిస్తే మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటు-లో లేకుండాపోయారని, ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. స్వదేశీ, విదేశీ బడాకంపెనీలకు విలువైన భూములను ఎలా దోచిపెట్టాలి, పందారం చేయాలనే ఆలోచన తప్పా... అభివృద్ధి వైపు ప్రభుత్వానికి దృష్టి లేకుండా పోయిందని విమర్శించారు.




## కుప్పంలో 250 కుటుంబాల దత్తత

**పి-4 లోగో ఆవిష్కరణలో చంద్రబాబు**



అమరావతి: కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత తీసుకున్నట్లు- వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఆ క్రమంలో పీ4లో మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు- ఆయన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.


2లో..

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

**ఉభయ సభల్లో విపక్షాల నిరసన**
**సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు**

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్



**ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే**
**పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం**

## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

**పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి**
**అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ**


2లో..

## బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

**కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ధి**
**ఎంఐఎంకు లబ్ధి చేకూరేలా రిజర్వేషన్లు**
**బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది**
**మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**


2లో..



2లో..

## మాల్దీవులకు భారత్ అండ

**రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం**
**ప్రధాని మోడీ వెల్లడి**

## ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

### ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.



## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

**ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు**
**కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు**
**గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు**
**14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే**
**లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కామారెడ్డి: సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళు తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మిగతా 2లో

## ప్రధాని మోడీనే అవమానిస్తారా

**పొన్నంనో...మహేశ్ గౌడ్‌నో సిఎం చేస్తారా**
**సిఎం రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి అధ్యక్షుడు రామ్ కౌంటర్**



హైదరాబాద్:రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు.

## మాల్దీవులకు భారత్ అండ

న్యూఢిల్లీ: భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

న్యూఢిల్లీ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

## వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

### దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి

న్యూఢిల్లీ: స్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి.

## నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్




న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించలేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ నిర్వహించేలా కేందప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు.జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్



పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.



## రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

అమరావతి: రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు. ..ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

## బిసి రిజర్వేషన్లు తప్పుల తడక



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు.

బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని

కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# గో గ్రీన్... బీ క్లీన్.. సేవ్ లైఫ్నారాయణలో వన మహోత్సవం

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



స్థానిక ఆదోని నారాయణ పాఠశాలలో ఈరోజు వన మహోత్సవ కార్యక్రమమును నారాయణ పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని తాలుకా త్రీ టౌన్ ఏఎస్ఐ శివప్రసాద్ పాల్గొని, చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణదారమైనటువంటి చెట్లను గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ నీటికి ఆధారమైన కొండలు, నదులు, సముద్రాలు,సరస్సులు, చెరువులు,మొదలైన అన్నిటిని ఈ చెట్లు రక్షిస్తాయి, అలాగే మనిషి చేసే కాలుష్యం అంతటినీ తమ హృదయంలో దాచుకొని స్వచ్ఛమైన గాలిని మనకు ఇస్తాయని, అలాంటి చెట్లను రక్షించే బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. విద్యార్థులతో గో గ్రీన్ సేవ్ లైఫ్, చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలను పలికిస్తూ పాఠశాల నుండి ఎమ్మిగనూరు సర్కిల్ వైపుగా వెళ్లి మరియు అక్కడి నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు వెళ్లి పాఠశాలకు రావడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి తెలంగాణా హైకోర్టులో ఊహించని షాక్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. హైకోర్టులో ఆమెకు నిరాశ ఎదురయింది, ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని ఆమె దాఖలు చేసిన పిటీషన్ విచారణ ఆమెకు షాక్ ఇచ్చింది. తాజాగా ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం శ్రీలక్ష్మి పిటిషన్ ను కొట్టివేసింది.ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిది కీలక పాత్ర, ఇప్పటికే ఓబులాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం నిందితురాలిగా తేల్చింది. ఇక కోర్టు తీర్పు నేపథ్యంలో సిబిఐ ఆమెపైన విచారణ జరపనుంది. గాలి జనార్దన్ రెడ్డికి ఓబులాపురం మైనింగ్ ను అప్పగించటంలో శ్రీలక్ష్మి ముఖ్య పాత్ర పోషించారని ఆరోపణల నేపథ్యంలో ఆమె పైన కేసు నమోదయింది. సిబిఐ దీనిపై ప్రస్తుతం విచారణ జరుపనుంది.కోర్టులో పోరాడుతున్న ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి,ఓబులాపురం మైనింగ్ కేసులో గత కొంతకాలంగా శ్రీ లక్ష్మీ పోరాడుతూనే ఉంది. ఈ కేసులో శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్ను 2022 అక్టోబర్ లో సిబిఐ కోర్టు కొట్టేసింది. సిబిఐ కోర్టు తన డిశ్చార్జి పిటిషన్ ను కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. గతంలో దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం శ్రీలక్ష్మి పిటిషన్ను అనుమతించింది. కేసు నుండి తప్పిస్తూ తీర్పును కూడా వెలువరించింది. శ్రీలక్ష్మి కేసు విషయంలో జరిగిన పరిణామాలివే:ఆ తర్వాత సిబిఐ శ్రీ లక్ష్మీ కేసు విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సిబిఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేసింది. మళ్లీ ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకొని తాజాగా విచారణ జరపాలని ఈ పిటిషన్ ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీనిని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. శ్రీలక్ష్మి ఓబులాపురం మైనింగ్ కేసులో చేసిందిదే?ఇక సిబిఐ తరపు న్యాయవాది మళ్ళీ హైకోర్టులో తమ వాదనలను బలంగా వినిపించారు. 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఓబులాపురం మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓబులాపురం మైనింగ్ లీజులు కట్టబెట్టడానికి శ్రీలక్ష్మి అన్ని రకాల అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిబిఐ తమ వాదనను వినిపించింది.వాస్తవాలు బయటకు రానివ్వని శ్రీలక్ష్మి,ఈ కేసులో ఆరో నిందితురాలు శ్రీ లక్ష్మీ వాస్తవాలను బయటకు రానివ్వకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారని తెలంగాణ హైకోర్టుకు సిబిఐ నివేదించింది. ఈ క్రమంలో హైకోర్టు ఆమె పిటీషన్ కొట్టేసింది అని తెలిపింది.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తో భోజనం చేసిన NSUI నాయకులు".

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే పనిలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం రోజు రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక మూడు నెలల బియ్యం ఒకటే నెలలో ఇచ్చిన రేవంత్ రెడ్డి ని ఆ బియ్యం బాగోలేదని పురుగులు పట్టిన బియ్యం ఇస్తున్నారని తెలియని అమాయకులతో టిఆర్ఎస్ నాయకులు చెప్పించి రాక్షసానందం పొందారు విషయం తెలుసుకున్న %చీూఖ×% టీం బాయ్స్ హై స్కూల్లో పనిచేసే లింగమ్మ అనే వంట మనిషిని కలిసి విషయం తెలుసుకొని స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్కూల్ లో " విద్యార్థుల తో భోజనం చేస్తూ భోజనం అలా ఉంది అని అడిగితే ..? విద్యార్థులు అందరూ సంతోషంగా భోజనం బాగుంది అని "థాంక్ యూ రేవంత్ అన్న థాంక్ యూ మేఘ అన్న " అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది .పాఠశాల లో మీకు ఏమన్నా బకాయి బిల్లులు ఉంటే ఎమ్మెల్యే ని అడిగి సమస్యను పరిష్కరించుకోవాలని ఇలా బిఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచార పనులకు అక్రమాలకు అమాయకులు బలి కావద్దని రేవంత్ రెడ్డి ఇస్తున్న బియ్యం ఎలా ఉన్నాయో ఆరోజు మాట్లాడిన లింగమ్మ అనే వ్యక్తిని అడిగి తెలుసుకొని తెలిసి తేలిక బిఆర్ఎస్ వాళ్లు చేసే దుష్ప్రచారాలకు వారు చెప్పే మాటలకు నమ్మి మోసపోవద్దని వారికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ , పాకనటి కృష్ణ ,లతీఫ్ , ఎస్ . ఎల్. న్ రమేష్ , బ్రహ్మం చారి విభూది నారాయణ , NSUI జిల్లా నాయకులు శ్రీకాంత్ , అనిల్ , నరేష్ యాదవ్ , అబ్రార్ , భాను యూత్ కాంగ్రెస్ నాయకులు వాకిటి ఆదిత్య , దిలీప్ గౌడ్ తదుతారులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల సొమ్ము అదానికి దోచి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు- సిపియం

**ఉదయం న్యూస్ రాజుఅత్మకూరు**



అత్మకూరు :ప్రజల సొమ్ము అదానికి దోచి పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు పంచుతూ స్మార్ట్ మీటర్ పెట్టడం వల్ల ప్రజలకు జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కూటమి తెలుగుదేశం ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేయాలన్న రీతిగా పరిపాలన చేస్తుందని విమర్శించారు, ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచం అని ప్రజలకు హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేశారని అన్నారు గత వైసిపి ప్రభుత్వం అక్రమంగా సఖీ అనే అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడానికి చూస్తే, ప్రజలపై భారాలువేసి అదాని ఆస్తులు పెంచడంలో జగన్ మోహన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు కు తేడా లేదని అర్థమవుతుందని అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం వలన ప్రజలు రాబోయే రోజుల్లో సెల్లు రీఛార్జ్ చేసుకున్నట్టుగా ముందుగానే డబ్బులు చెల్లించాలని డబ్బులు ఉంటేనే కరెంటు వస్తుందని లేదంటే కరెంటు పోతుందని ఉదయం ఒక రేటు, మధ్యాహ్నం ఒక రేటు,రాత్రి ఒక రేటుగా, విద్యుత్ బిల్లు నమోదు అవుతుందని దీని కారణంగా ఇప్పుడే మోయలేక భారంగా మారిన విద్యుత్తు చార్జీలు మరింతగా పెరిగి బిల్లులు కట్టుకోలేక చీకటి బ్రతుకుల్లేకి పోవాల్సి వస్తుందని అన్నారు. దీనిని ఆదిలోనే అడ్డుకునే విధంగా ప్రజలు చైతన్యంతో మాకు స్మార్ట్ మీటరు వద్దు పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి అదానీ కంపెనీ సఖి తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి అని సిపిఎం పార్టీ గా వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మంజుల,వీరన్న,జి. నాగేశ్వరావు, సద్దాం హుసేన్, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యంకు వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి సహకరించిన...

**కడప పార్లమెంటు సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన రెడ్యం సోదరులు.**

**వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శాయశక్తులా కృషి చేస్తా:రెడ్యం**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపికలో తన సంపూర్ణ మద్దతు తెలిపి సహకరించిన కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డిని పులివెందులలోని వారి స్వగృహంలో శుక్రవారం వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తన సోదరుడు వైయస్సార్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్. అవినాష్ రెడ్డి తనను తన కుటుంబ సభ్యునిగా భావించి, గౌరవిస్తున్నారని రెడ్యం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనను పదవిలో నియమించిన వై.ఎస్ జగన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శక్తికి మించి కష్టపడతానని, ఇలాంటి గొప్ప నేత ముఖ్యమంత్రి కావాల్సి ఆవశ్య కథ ఎంతో ఉందని రెడ్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి, పులివెందల ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ నంద్యాల హేమాద్రి రెడ్డి, దువ్వూరు మండల వైయస్సార్ సిపీ అధ్యక్షుడు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైయస్సార్ సిపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపీ నేతలు బిదనంచర్ల బ్రహ్మానంద రెడ్డి, తుపాకుల గంగిరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, గుజ్జల రామాంజనేయులు రెడ్డి, తుపాకుల గంగాధర్ రెడ్డి, తుపాకుల నాగేశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున వైయస్సార్ సిపీ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం ప్రారంభ వేళ, శుభ శుక్రవారం...

**గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న రెడ్యం సోదరులు.**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రావణ మాసం ప్రారంభమైన తొలి రోజు, శుభ శుక్రవారం గండి వీరాంజనేయ స్వామిని వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు దర్శించుకున్నారు. అర్చకులు రెడ్యం సోదరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదాలు అందజేశారు ఆకుల దండతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపీ బి.సి సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపీ నేత ఇండ్ల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

# మాదాపురం కు నూతనంగా విద్యార్థి బస్సు నడపడం పట్ల డివైఎఫ్ఐ హర్షం.....

**ఉదయం న్యూస్:దేవనకొండ జూలై 25**



మాదాపురం, జిల్లెడు బుడకల, ఓబులాపురం గ్రామాల విద్యార్థుల అవస్థల నేపథ్యంలో ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల మరియు విద్యార్థి విద్యార్థినిల, మరియు మండల స్థాయి అధికారుల చొరవ ఆయా గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులు మాదాపురం కు నూతనంగా బస్సు వేయడం పట్ల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు... ఈ మేరకు వారు విద్యార్థినీ విద్యార్థులను కలిసి మీ యొక్క ఇబ్బందుల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు, చాలామంది పెద్దలు ,ప్రజాసంఘాలు మరియు మీ డిమాండ్ మేరకు ఆర్టీసీ అధికారులు గురువారం నుండి మాదాపురంకు ప్రత్యేకంగా విద్యార్థి బస్సు నడపడం జరిగిందని సమస్య తీవ్రం గాకుండా సకాలంలో జోక్యాం చేసుకుని స్పందించిన అధికారులకు డివైఎఫ్ఐ కృతజ్ఞతలు తెలియజేస్తుందని పేర్కొన్నారు ఇదేవిధంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై కూడా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు మాదాపురంకు నూతన బస్సు నడపడం లో స్పందించి సహకరించిన అందరికి కూడా డివైఎఫ్ఐ ధన్యవాదాలు తెలియజేస్తుందని వారు తెలిపారు.

# అట్టహాసంగా ఉప్పర్లపల్లె సొసైటీ పాలకమండలి కమిటీ ప్రమాణ స్వీకారం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరిలోని ఉప్పర్లపల్లె సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ గా ఉప్పర్లపల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అప్పా వేణుగోపాల్ రాయల్,సొసైటీ డైరెక్టర్లుగా రాంపురం భీమలింగప్ప, దిగువ చింతలకొండ చిన్న పెద్దయ్య లు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అట్టహాసంగా శుక్రవారం రోజున ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఉప్పర్లపల్లె సొసైటీ సీఈవో గిడ్డయ్య కమిటీ సభ్యుల ద్వారా సంతకాలు చేయించుకొని వారికి నియామక పత్రాలను అందజేశారు. ఉప్పర్లపల్లి సొసైటీ పాలకమండలి సభ్యులకు మండల పరిధిలోని గల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున శాలువాలను కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ సొసైటీ పాలకమండలి సభ్యులుగా తమకు అవకాశం కల్పించిన పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సొసైటీల అభివృద్ధి కొరకు మరియు రైతుల అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు సహకారంతో సొసైటీ కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగిందని, గత ప్రభుత్వంలో మరుగున పడిన సొసైటీలను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సొసైటీ లు అభివృద్ధి చెందుతాయని వారు తెలియజేశారు.అదేవిధంగా సహకార సంఘాల ద్వారా రైతులకు తక్కువ వడ్డీలకే రుణాలను అందజేసి రైతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పాటు పడుతుందని వారు తెలియజేశారు. పాలక మండల సభ్యుల సహకారంతో సొసైటీ లు మరింత అభివృద్ధి చెందుతాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ ఎంపీపీ లు కొమ్ము వెంకటేష్,గురు స్వామి,గ్రామ సర్పంచ్ ఓబులేషు,ఎర్రగుడి వెంకటస్వామి, బాలన్న,అప్పా చంద్రశేఖర్,నీలా ప్రసాద్,నీలా మనోహర్,పోస్ట్ వెంకటేష్,జగన్,ఈశ్వరయ్య, విశ్వనాథ్, సుంకప్ప,మిద్దె రవి,మిద్దె వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,తిమ్మయ్య చౌదరి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, శభాష్ పురం ఆదినారాయణ,మోహన్, రాము నాయక్,హోటల్ మల్లి,రాంపురం మల్లయ్య,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ నాయకులు రోళ్ళపాడు వెంకటేష్,ఆనంద్,సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు,సొసైటీ సీఈవో గిడ్డయ్య, నాగరాజు,సొసైటీ క్లర్క్ ఎం సురేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ గిరేంద్ర,అటెండర్ రాజశేఖర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మద్దికేర:ఉదయం న్యూస్:**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.శుక్రవారం రోజున స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం నందు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి,కంది,ఉల్లి,కొర్ర,సజ్జ,టమోటా పంటలకు నిర్ణీత గడువులోపు ప్రీమియం చెల్లించాలని ఆయన రైతులకు తెలియజేశారు.అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి 189 మంది రైతులు ఎన్పీసీఐ లింకు చేసుకోలేదని, కావున ఎన్పీసీఐ పెండింగ్ జాబితాలో గల రైతులు త్వరితగతిన ఎన్పీసీఐ లింక్ చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు.ఎన్పీసీఐ పెండింగ్ లో ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన నగదు జమ అవ్వదని ఆయన రైతులకు తెలియజేశారు.అదేవిధంగా కౌలుతో పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులను తీసుకోవాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతులకు సరిపడా యూరియా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు.ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంట నమోదు ప్రక్రియకు రైతులందరూ వ్యవసాయ అధికారులకు సహకరించాలని ఆయన తెలియజేశారు.రైతులకు ఏవైనా సమస్యలు సందేహాలు ఉంటే తమ పరిధిలోని గల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.

# బద్వేల్ లో నకిలీ ఇంటిపట్టా వ్యసాయభూముల తయారీదారుల ముఠా అరెస్ట్



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ లో శుక్రవారం పదిమంది నకిలీ ఇంటి పట్టాలు వ్యవసాయ భూముల పట్టాలు తయారు చేసే వారిని బద్వేలు అర్బన్ పోలీస్ లు అరెస్ట్ చేశారు మొత్తం 13 మంది పై కేసు నమోదు చేయగ వారిలో పదిమందిని ఇప్పుడు అరెస్ట్ చేశారు ముగ్గురు పరరీలో ఉన్నట్లు మైదుకూరు డీస్పీ బద్వేలు అర్బన్ సీఐ విలేకరుల సమావేశంలో తెలిపారు వారి నుండి నకిలీ ఇంటి పట్టాలు వ్యవసాయ భూముల పాసు పుస్తకాలు నకిలీ రెవెన్యూ సీల్లు ఒక ప్రింటర్ స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు స్వాదినం చేసుకున్న వాటిలో రెవెన్యూ కార్యాలయాల నకిలీ సీళ్ళు 46 వ్యవసాయ డి నమూనా పత్రాలు 96 ఇంటి స్థలం డీకేటీ పత్రాలు 280 అనుబంధ పత్రాలు 28 పట్టాదారు పాస్ పుస్తకాలు 70 పొజిషన్ సర్టిఫికెట్లు 35 వ్యవసాయ భూమి కాళీ పత్రాలు 22 ఇంకి ప్యాడ్లు 5 గమ్ము బట్లేలు 2 రబ్బర్ స్టాంపులు తయారు చేసే మిషన్ 1 ప్రింటర్ 1 పెన్నులు 4 స్వాధీనం చేసుకున్నట్లు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ తెలిపారు అరెస్టు అయిన వారిలో ఒక రెవెన్యూ సిబ్బంది తో పాటు దాసరి రత్నమ్మ పొట్టిపాటి ప్రసాద్ పిల్లి భాస్కర్ మన్యం బాబురావు బత్తిన రవిశంకర్ షేక్ బాబ్జాన్ అన్నపురెడ్డి శ్రీనివాసులు ఓబులేష్ రామాంజనేయులు ఉన్నట్లు తెలిపారు కడపకు చెందిన బాబు ప్రింటర్స్ యజమాని షేక్ బాబ్జాన్ నకిలీ పట్టాలు రెవెన్యూ నకిలీ సీళ్లు తయారీలో సిద్ధహషుడని పోలీసులు తెలిపారు వీరంతా బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నకిలీ పత్రాలు తయారుచేసి కావలసినవారికి ఇస్తుంటారని తెలిపారు

# వ్యవస్థలకు లిట్మస్ టెస్ట్.!

**ఆధారాల్లేవు ఎలా నిరూపిస్తారు?**

**అమరావతి, ఉదయం న్యూస్**



దబాయింపు ఇప్పుడు కొంతమంది నుంచి మీడియాలో ఎక్కువగా వినిపిస్తోంది. తాము చేసిన దోపిడీ అంతా ఆధారాల్లేకుండా చేశామని సాంకేతికంగా తాము చేసింది దోపిడీ కాదని వారనుకుంటున్నారు. వ్యవస్థల రాడార్ నుంచి తప్పిచుకోగలమని వారు గట్టిగా అనుకుంటున్నారు. ప్రజలు అధికారం ఇస్తే దోపిడీకి లైసెన్స్ ఇచ్చినట్లే. ప్రజా ఆస్తులను, ప్రజల్ని, వారి ఆరోగ్యాలను, రక్తమాంసాలను పీల్చడానికి అవకాశం ఇచ్చినట్లే, అనుకునే రాజకీయ నేతలకు, అధికారం ఇచ్చేది కేవలం సేవ చేయడానికి మాత్రమేనని తప్పుడు పనులు చేస్తే ఖచ్చితంగా శిక్షకు గురవుతారని తేల్చే వ్యవస్థలకు మధ్య ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో భీకర పోరాటం జరుగుతోంది. ఐదు సంవత్సరాల పాటు సాగిన దోపిడీ పాపాల పుట్ట ఇప్పుడు పగులగొట్టి దొంగల్ని వ్యవస్థల ముందు, ప్రజల ముందు నిలబెట్టాల్సిన సమయం వచ్చింది. అయితే ఈ దొంగలు ఏమీ ఆషామాషీ కాదు. మీడియా, సోషల్ మీడియా తో పాటు బలమైన ధనబలంతో ఉన్న దొంగలు. తాము దోచుకున్నదాంట్లో ఎంతో కొంత పడేసి అయినా బయట పడాలనుకునేవాళ్లు. వాళ్లు నేరాల నుంచి ఎలా బయట పడతారో, ఇప్పటికీ విచారణ దశకు కూడా రాని ఆర్థిక ఉగ్రవాదం కేసులు, కోర్టుల్లోనే నలిగిపోతున్న హత్య కేసులు నిరూపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో వారు చేసిన దోపిడీలకు సంబంధించిన కొత్త కేసులు తెరపైకి వస్తున్నాయి. బలమైన ఆధారాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రజల ముందు ఎన్నో సందేహాలు ఉన్నాయి. ఈ సారి అయినా వ్యవస్థలదే పైచేయి అవుతుందా? దోపిడీ దారులది అవుతుందా అన్నదే ఆ సందేహాల సారాంశం. లిక్కర్ స్కాం, బహిరంగ దోపిడీకి నిలువెత్తు సాక్ష్యం? ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం. ఓ రాజకీయ నాయకుడు ముఖ్యంగా ప్రజలు ఎన్నుకున్న నాయకుడికి రాకూడదని ఆలోచన ఇలా డబ్బులు దోచుకోవాలనుకోవడం. ఎందుకంటే ఈ లిక్కర్ అనేది మెజార్టీ కుటుంబాలను ప్రభావితం చేస్తుంది. కానీ గెలవడానికి ముందే లిక్కర్ లో ఎలా డబ్బులు సంపాదించు కోవాలో మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకుని అధికారంలోకి రాగానే అమలు చేసేశారు. ప్రైవేటు దుకాణాలన్నింటినీ తీసేశారు. ప్రభుత్వ దుకాణాల పేరుతో మొత్తం చేతుల్లోకి తీసుకున్నారు. దుకాణాలు వైసీపీ నేతల బిల్డింగ్‌లలో పెట్టారు. అందులో పని చేసే ఉద్యోగులు వైసీపీ కార్యకర్తలు. పూర్తిగా నగదు లావాదేవీలు. అసలు ఆన్ లైన్ ట్రాన్సాక్షన్సే లేవు. ఇక మద్యం ఏమైనా వినియోగదారులు అడిగింది ఇచ్చేవారా అంటే.. అలాంటి చాయిస్సే లేకుండా చేశారు. మందుబాబులు నీదే బ్రాండ్. నీదే బ్రాండ్ అని పలకరించుకుంటూ ఉంటారు. అలాంటి వారికి ఏ బ్రాండ్ చాయిస్ లేకుండా, తాము తెచ్చిందే బ్రాండ్ అన్నట్లుగా అలవాటు చేశారు. ఆ బ్రాండ్లు తయారు చేసేది వైసీపీ నేతలు. రవాణా చేసేది వైసీపీ నేతలు అమ్మేది వైసీపీ కార్యకర్తలు. ఇలా ప్రతి అడుగులోనూ వైసీపీ కార్యకర్తల గుప్పిట్లో పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వం రెండూ ఒక్కటే, అని సజ్జల రామకృష్ణారెడ్డి ఓ సారి పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వం పేరుతో నిర్వహించడంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా చెప్పారు. దాన్ని అన్ని చోట్లా పాటించారు. పార్టీ ప్రభుత్వం రెండూ ఒక్కటేనని లిక్కర్ స్కాంలోనూ నిరూపించారు. ఇటీవల కూడా వైసీపీ పాలసీ ప్రకారమే మద్యం విధానం ఉందని సమర్థించుకున్నారు. ఆయన మాటలతోనే తేలిపోయింది . ఇదంతా వైసీపీ దోపిడీకి తెచ్చుకున్న పాలసీ అని. దాన్ని సమర్థించుకోవడానికి విచిత్రమైన వాదనలు చేస్తున్నా డబ్బులు విపరీతంగా దోచుకున్నారన్న దానికి స్పష్టమైన ఆధారాలు కళ్ల ముందు ఉన్నాయి.

నోట్ల కట్టలతో కరాళ నృత్యం:

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు కొన్ని వందల మందికి డిజిటల్ కార్పొరేషన్ ఫైబర్ నెట్, ఆర్టీజీఎస్ పేరుతో జీతాలు చెల్లించేవారు. అంతే కాదు, కొన్ని వేల మందికి కూడా డబ్బులు నగదు రూపంలో చెల్లించేవారు. వారందర్నీ కొన్ని మద్యం దుకాణాలకు అటాచ్ చేశారు . వారంతా నెల వారీగా అక్కడికి వెళ్లి డబ్బులు తెచ్చుకునేవారు. ఎన్నికలకు ముందు రెండేళ్ల నుంచి సోషల్ మీడియా ఖాతాలు, యూట్యూబ్ చానళ్లు, వెబ్ సైట్లకు పందేరం ప్రారంభించారు. అందరికీ నగదు రూపంలోనే ఇచ్చేవారు. వారి దగ్గర డబ్బులు ఎంత ఎక్కువగా ఉండేవంటే, పోలింగ్ కు రెండు రోజుల ముందు కూడా హైదరాబాద్‌లో కనీసం వంద మంది డిజిటల్ క్రియేటర్లకు లక్షల్లో డబ్బులు పంపిణీ చేశారు. ఇలా డబ్బులు తీసుకున్న వారంతా తమ శక్తి మేర సర్వేలు ప్రచురించి.. వైసీపీ విజయం సాధిస్తుందని ప్రచారం చేశారు పోలింగ్ ముందు ఇలా విచ్చలవిడిగా పంపిణీ చేయాల్సిన అవసరం లేదు. కానీ వారి దగ్గర నోట్ల కట్టలు అలా పేరుకుపోయి ఉన్నాయి. వదిలించు కోవాలనుకున్నారు పంచేశారు. ఇది వారు చేసిన అవినీతిలో అర పర్సెంట్ కూడా ఉండదు. బయటకు తెలిసింది చాలా తక్కువ. సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం నిందితుల ఫోన్ల నుంచి రీట్రీవ్ చేసిన వీడియోలను, గదుల నిండా డబ్బుల కట్టలు ఎలా పేర్చారో చూస్తే కళ్లు తిరిగిపోవడం ఖాయం. దోపిడీ జన్మహక్కు అనుకునేలా సాగిన పరిపాలనలో ఇప్పుడు పాపాల పుట్ట రగులుతోంది. ముందుగా ప్రజల ఆస్తులను, ప్రాణాలను, ఆరోగ్యాలను సైతం దోచేసిన లిక్కర్ స్కాంను ప్రభుత్వం బయట పెట్టాలనుకుంది. ఈ విషయంలో వారు చేసిన దోపిడీ బహిరంగం. మద్యం అలవాటు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విషయంలో స్పష్టత ఉంది. తమ రక్త మాంసాలను గత పాలకులు ఎలా దోచారో వారికి అర్థమయింది. అందుకే లిక్కర్ స్కామ్ విషయంలో ఇంకా దూకుడుగా చర్యలు తీసుకోవాలన్న ప్రజాభిప్రాయమే వినిపిస్తోంది కానీ, ఎక్కడా కక్ష సాధింపు అనడం లేదు.

నిరూపించ లేరని దొంగల ధీమా.

ఎలా నిరూపిస్తారు అని కుట్రల సిద్ధాంతకర్త, తిమ్మిని బమ్మిని చేయడంలో తన కంటే దిట్ట లేరని అనుకునే సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నిస్తున్నారు. నేరం చేయలేదని దోపిడీ జరగలేదని ఆయన గట్టిగా చెప్పడం లేదు. ఎలా నిరూపిస్తారని ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలపై ఆయనకు ఉన్న నమ్మకం అలాంటిది. ఎందుకంటే, ఆయన నాయకుడు జగన్ రెడ్డి, తన తండ్రి అధికారంలో ఉన్నప్పుడే ప్రజా ఆస్తులను కార్పొరేట్ కంపెనీలను తన సొంత ఆస్తులుగా కట్టబెట్టి, పెట్టుబడుల రూపంలో లంచాలు తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకూ ఆ కేసులు ట్రయల్ కు రాలేదు. వివేకానందరెడ్డి ని అత్యంత ఘోరంగా నరికి చంపి, గుండెపోటు, రక్తపు వాంతులు అని నమ్మించే ప్రయత్నం చేసి, చివరికి దొరికిపోతే నారాసుర చరిత్ర అని పేపర్లో రాయించేసి, బ్యాలెన్స్ చేయించేసిన రికార్డు వారి సొంతం. నిందితుడ్ని అరెస్టు చేయడానికి సీబీఐ అధికారులు వస్తే..నాలుగు రోజుల పాటు ఆస్పత్రిలో దాక్కుని చుట్టూ మనుషుల్ని పెట్టించి, పోలీసులను సైతం నిందితులకు మద్దతుగా మార్చిన ఘోరమైన క్రిమినల్ నైజం వారిది. చీఫ్ జస్టిస్ కావాల్సిన న్యాయమూర్తి కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి, తప్పుడు ఆరోపణలతో లేఖలు రాసి వాటిని మీడియా ముందు ప్రచారం చేశారు. అదంతా కుట్ర పూరితం అయినా ఏమీ చర్యలు తీసుకోలేకపోయిన వ్యవస్థలను లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని వారు అనుకుంటారు. అందుకే ఎలా నిరూపిస్తారని సజ్జల దబాయిస్తున్నారు. యాభై, అరవై రోజులు జైల్లో ఉండి బయటకు వస్తారు. తర్వాత అంతా కామన్ అని అనుకుంటున్నారు. ఇప్పటి వరకూ జరిగింది ఇదే కాబట్టి అదే వారి ధైర్యం. కానీ అన్నింటితో పోలిస్తే ఈ లిక్కర్ స్కాం భిన్నమైనదే. ఇలాంటి కేసులపై వ్యవస్థలు కూడా సీరియస్ గా లేకపోతే, ప్రతి ప్రభుత్వానికి అధికారంలోకి వచ్చే రాజకీయ పార్టీలకు ఓ కేస్ స్టడీ అవుతుంది. అలా సంపాదించుకోవడం చట్టబద్ధమే అన్న అభిప్రాయానికి వస్తారు. అప్పుడు జరిగే పరిణామాలు ఊహించడం కష్టమవుతుంది.

అసలే దోపిడీ మనస్థత్వం పైగా అధికారం..

ప్రస్తుతం లిక్కర్ స్కామ్ జరిగిన వైనం చూస్తే ఓ క్రిమినల్, మాఫియా నెట్ వర్క్ నుంచి ఇంత పకడ్బందీగా నిర్వహించవచ్చా అని ఇలాంటి ఆర్థిక నేరాల్లో పండిపోయిన దర్యాప్తు అధికారులు కూడా ఆశ్చర్యపోతున్నారు. వారు కూడా గుర్తించలేని వ్యవహారాలు ఇంకా ఎన్నో ఉండే ఉండి ఉంటాయి. కానీ గుర్తించినంత వరకూ చూస్తే ఇంత డెకాయిట్ గ్యాంగ్ చేతిలోకి అధికారం, వ్యవస్థలు వస్తే ఎవరు మాత్రం ఆపగలరు? కానీ ఎల్ల కాలం అధికారంలో ఉంటామన్న ఉద్దేశంతో పట్టపగలు చేసిన దోపిడీ బట్టబయలు అయింది. ఇప్పటికి చాలా పాత్రధారుల్ని ఆజ్ఞాతంలోకి పంపారు. అందర్నీ లాక్కొచ్చే ప్రయత్నాలను సిట్ చేస్తోంది. అదే సమయంలో స్కామ్ సూత్రధారిని కూడా పకడ్బందీగా వ్యవస్థల ముందు దోషిగా నిలబెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. అసలు దోషి తప్పించుకుంటే, దర్యాప్తునకు అర్థమై ఉండదు. కానీ ఇక్కడ దర్యాప్తు సంస్థలు కానీ ఇతర వ్యవస్థలు కానీ చూడాల్సింది ఒక్క ఆర్థికపరమైన దోపిడీ మాత్రమే కాదు, అసలు చూడాల్సింది ప్రజా ఆరోగ్యాలను దోపిడీ చేయడం. చీప్ లిక్కర్ ను అత్యధిక రేట్లకు అమ్మి..వారి జీవితాలను గుల్ల చేశారు. కుటుంబాలను చిన్నాభిన్నం చేశారు. 2019-24 మధ్య కాలంలో ప్రభుత్వం అమ్మిన లిక్కర్ వల్ల ఎంత మంది ఆరోగ్యాలను పాడు చేసుకున్నారో లెక్కలు ఉన్నాయి. గతంతో పోలిస్తే భారీగా పెరిగిన లివర్ డిసీజెస్ లాంటి మద్యం కారణమైన వ్యాధులు విపరీతంగా పెరగడం, వరాంతా రాష్ట్రం అమ్మిన మద్యం తాగిన వారే కావడం మించిన సాక్ష్యాలు ఇంకేమీ ఉండవు. ఇలాంటి దోపిడీ చరిత్రలో ఎప్పుడూ జరగనిది. అందుకే ఆధారాలు ఉండవని.. ఎవరూ నిరూపించలేరని, దోపిడీ దారులు, నేరస్తులు విర్రవీగుతున్నారు.

వ్యవస్థల పవర్ చూపించగలుగుతాయా?

కారణం ఏదైనా వ్యవస్థలపై ప్రజల్లో క్రమంగా నమ్మకం సన్నగిల్లుతోంది. చిన్న దొంగతనం చేసిన వారిని అత్యంత హీనంగా చూసే వ్యవస్థలు..ప్రజలు.. పెద్ద పెద్ద లూఠీలు చేసిన వారిని హీరోల్లా చూస్తోంది. వారి కోసం చట్టాల్లో ఉన్న లొసుగులన్నీ బయటకు వస్తున్నాయి. వారు స్వేచ్ఛగా మళ్లీ మళ్లీ దోపిడీలు చేసుకుంటున్నారు. ఇది అంతిమంగా సమాజానికి, దేశానికి, ప్రజలకు నష్టం చేస్తోంది. ఇలాంటి ఉత్పాతాల నుంచి రక్షించడానికే బలమైన వ్యవస్థలను రాజ్యాంగంలో ఏర్పాటు చేశారు. ఆ వ్యవస్థలు విఫలం అయితే.. దోపిడీనే చట్టబద్ధం అవుతుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన లిట్మస్ టెస్ట్ ఇప్పుడు వ్యవస్థలకు ఎదురయింది. వచ్చే ఫలితాన్ని బట్టే భారత భవిష్యత్ రాజకీయ నాయకత్వం అడుగులు ఉంటాయి అది మంచి వైపా? ముంచే వైపా.



## సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిశీలించిన అధికారులు!!

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఆరోగ్య సిద్దిపేట కొరకై వందేళ్ళ పునాదిగా సిద్దిపేట చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన వెంకటేశ్వర్లు ఎస్సీఈ హైదరాబాద్ నిజామాబాద్ నగరపాలక సంఘ్ స్థ, కొడంగల్ అధికారులు. నిజామాబాద్ నగరపాలక సంస్థలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో భాగంగా పైప్ లైన్లు వేసినప్పటికీ ప్రతి ఇంటి నుండి వెలుబడేటువంటి మల వ్యర్థాల మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి కలుపు పైప్ లైన్ పనులు కాకపోవడం సిద్దిపేట పట్టణంలో అట్టి వ్యవస్థను పరిశీలించడం జరిగింది. కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు వారికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ విధానాన్ని వివరించడం జరిగింది. ముందుగా సిద్దిపేట పట్టణానికి తల మాణికమైన కోమటి చెరువు సందర్శించడం జరిగింది. రూబీ నెక్లెస్ రోడ్, నైట్ గార్డెన్, సస్పెన్షన్ బ్రిడ్జి, చిల్డ్రన్స్ ప్లే ఎక్యూప్మెంట్, యోగ కేంద్రాన్ని విద్యుత్ వాహనంలో కోమటి చెరువు కట్టపై తిరిగి సందర్శించడం జరిగింది. నెక్లెస్ రోడ్ వెనుక భాగాన మార్గంలో ఉన్నటువంటి కొబ్బరి చెట్ల మధ్య రహదారిని చూస్తుంటే కోనసీమను తలపిస్తుందన్నారు.

అనంతరం పట్టణంలోని 27వ వార్డులోని సాయిబాబా దేవాలయం వీధిలో మరియు ధోబి గల్లి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకముందు మురుగు నీటి వలన దోమలు, ఈగలు ఏర్పడి పలు వ్యాధులు వ్యాపించేవని కానీ ఈ వ్యవస్థ వచ్చినప్పటి నుండి పట్టణమంతా కూడా మురికి నీరు లేకుండా శుభ్రంగా ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలిపారు. పట్టణమంతా వెలువడినటువంటి మురికి నీటిని శుద్ధి చేయుటకు నిర్మించిన ఎస్.టి.పి. లను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. పట్టణంలోని మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా నర్సాపురం మరియు చింతలచెరువు వద్ద ఉన్నటువంటి ఎస్.టి.పి లలో శుద్ధి చేయబడతాయని ఇట్టి శుద్ధి చేసినటువంటి నీరు త్రాగునీటి యేతర అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు.

మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వెంకటేశ్వర్లు, ఎస్ ఈ, ప్రేరణ డివై ఈ ఈ, పృథ్వీ, శ్రీనాథ్ ఏఈలు, నిజామాబాద్ నగరపాలక సంస్థడి ఈ ఏ ఈఈ లు,కొడంగల్, కోస్గి అధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన మండలాధ్యక్షుణి సన్మానించిన మాజీ మంత్రి.



సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇటీవల పానగల్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పెబ్బేటి.వీరసాగర్ ని తన స్వగృహంలో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డిమాట్లాడుతూ పార్టీపట్ల అంకితభావం,విధేయత కలిగి నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజల సమస్యల కోసం పోరాడాలని అదేవిధంగా పార్టీలోని అందరినీ కలుపుకొని పార్టీ పటిష్టతకు కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మాజీ ఎం.పి.టి.సి మిద్దె.కృష్ణ,చిట్యాల.రాము,రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సుధాకర్ యాదవ్,సుధాకర్ నాయక్,రామ్ బాబు నాయక్,పెబ్బేటి.ఎల్లస్వామి,మిద్దె.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ సహకారంతో శ్రీకాళహస్తి అభివృద్ధి : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 25**




శ్రీకాళహస్తి పట్టణంలో ' ఏ డే విత్ తుడా చైర్మన్ కారిక్రమం లో భాగంగా డాలర్స్ దివాకర్ రెడ్డి. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, సంయుక్తంగా నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలు సందర్శించారు. ముందుగా ఏపీ సిడ్స్ సర్కిల్ నుండి బైక్ ర్యాలీతో శ్రీకాళహస్తి పట్టణంలోని పలుచోట్ల పర్యటించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణముఖి కరకట్టపై తుడా నిధులతో నిర్మించ తలపెట్టిన శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులకు రోడ్డు, పార్కింగ్, తదితరాలను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శుక్రవారం పర్యటించారు. కరకట్టపై నిర్మిస్తున్న రోడ్డు, వాకింగ్ ట్రాక్ పనులను తొందర్లో పూర్తి చేస్తామన్నారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం జయరాం రావు వీధిలోని మున్సిపల్ డ్రైనేజ్ కాలువను పరిశీలించారు. కాలువలు పూడిక తీయించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని తెలిపారు. అనధికారికంగా వేసిన లేఔట్లను పంచాయతీ అధికారులతో చర్చించి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనధికారికంగా వేసిన కొన్ని లేఔట్లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణాన్ని రాబోయే రెండు సంవత్సరాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో శ్రీకాళహస్తిని సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. అనంతరం మునిసిపల్ పారిశుధ్య కార్మికుల ను ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి సన్మానించారు.

## బిజెపి పార్టీ ని బలోపేతం చెయ్యండి :కోలా ఆనంద్

**ఉదయం ప్రతినిధి**
**శ్రీకాళహస్తి జులై 25**




భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి అసెంబ్లీ కి చెందిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా బాధ్యతలుస్వీకరించిన గరికపాటి రమేష్ బాబు కి శుభాకాంక్షలు, తెలిపారు ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు పార్టీ అభివృద్ధికి, ఎన్డీఏ కూటమి

రాష్ట్ర మరి కేంద్ర ప్రభుత్వాలు యొక్క సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిరంతరం పని చేయాలని తెలిపారు ఎన్డీఏ కూటమి అజెండాని , కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలని,ప్రజలకు నిత్యం తెలియజేస్తూ పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రధానిగా 4,078 రోజులు ఇందిరాగాంధీ రికార్డును అధిగమించిన: మోదీ

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు.

శుక్రవారంతో జూలై 25 ఆయన ప్రధాని పదవిని చేపట్టిన 4,078 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966, జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది.

అదేవిధంగా స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డు సృష్టించారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్రలో ఎక్కారు. ఇందిరాగాంధీ 1971,తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు. ఇక ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది.

## మైదుకూరు పాత సాయిబాబా గుడి వద్ద విద్యార్థుల విష సంస్కృతి..

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డులో ఉన్న పాతసాయిబాబా గుడి వద్ద కళాశాల మరియు స్కూల్ల బస్సులు నిలబడే ప్రదేశంలో విద్యార్థినీల పై(అమ్మాయిలు) విద్యార్థుల విష సంస్కృతి మరింత పెట్రేగిపోతుంది.ఆ ప్రదేశంలో బస్సులు ఆగగానే కొందరు విద్యార్థులు బైకులపై రావడం ర్యాస్ డ్రైవింగ్ చేయడం.. బైక్ లను విచ్చలవిడిగా నడపడుపుతూ అమ్మాయిలను చూస్తూ రకరకాల కామెంట్లు చేస్తూ కేకలు, వీలలు వేస్తూ వెళ్తూ ఉంటారు.ఒక్కో బైక్ లో ముగ్గురు యువత ప్రయాణిస్తూ విద్యార్థులను అసౌకర్యానికి గురి చేయడం జరుగుతోందని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అలాగే పాఠశాలల యాజమాన్యం కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సెంటర్లో కూర్చున్న కుర్రాడు మొబైల్ లో విద్యార్థుల వీడియోలు చిత్రీకరించడం వంటి వి జరుతున్నాయని యాజమాన్యలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పళ్ళు కావాల అంటూ పండ్లు ఇవ్వడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు...విద్యార్థులు పాల్పడుతున్నారని విద్యా సంస్థల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్న వైనం చూస్తుంటే జాలి వేయక తప్పదు.కొద్దీ రోజుల క్రితం ఇటువంటి సంఘటన విద్యార్థి తల్లితండ్రుల ఎదుట చోటు చేసుకోవడం తో చితకబాది పోలీసులకు అప్పచెప్పిన సంఘటన చోటు చేసికోవడం గమనార్హనం.పోలీసులు ఆ ప్రదేశంలో తగిన చర్యలు చేపట్టి అటువంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే

**ఢిల్లీ, ఉదయం న్యూస్**




తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో మెన్ ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మల్లికార్జున ఖర్గే.
కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్,లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే.
దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా..కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని. కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

# ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ.!

## కార్యాలయంలోనే మద్యపానం వాంతులు.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారిన అధికారి ప్రవర్తన విషయం బయటికి రావడంతో అంతర్గత విచారణకు ఆదేశం.మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు పెట్టి బుద్ధి చెప్పాల్సిన ఓ ట్రాఫిక్ డీసీపీ డ్రంకెన్ డ్యూటీ చేస్తున్నారు. అర్థం కాలేదా? విధి నిర్వహణలో ఉన్నప్పుడే మద్యం తాగేస్తున్నారు. అది కూడా తన అధికారిక కార్యాలయంలోనే పెగ్గు మీద పెగ్గు కొట్టేస్తున్నారు. ఇలా పూటుగా మద్యం తాగి తన కార్యాలయంలోనే వాంతులు చేసుకోవడంతో హైదరాబాద్ లోని అతి పెద్ద కమిషనరేట్‌లో ఉన్నతాధికారిగా ఉన్న సదరు ట్రాఫిక్ డీసీపీ బాగోతం బయటకు పొక్కింది. సదరు అధికారి వారం క్రితం తన కార్యాలయంలో మద్యం తాగి వాంతులు చేసుకోగా దానిని శుభ్రం చేసేందుకు కింది స్థాయి సిబ్బంది నానావస్థలు పడ్డారట. ఈ విషయం బయటకు రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.డీసీపీ స్థాయి అధికారి ఇలా ప్రవర్తించడం ఏంటని? పోలీసు వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. సదరు డీసీపీ తీరుపై కొందరు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. మరోపక్క, విషయం సోషల్ మీడియాకు ఎక్కడంతో అప్రమత్తమైన అధికారులు సదరు ట్రాఫిక్ డీసీపీ పై అంతర్గత విచారణకు ఆదేశించినట్టు తెలిసింది. శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సదరు డీసీపీ కార్యాలయంలోనే మద్యం సేవిస్తున్నాడని ఉన్నతాధికారులకు గతంలోని కొందరు మౌఖికంగా ఫిర్యాదులు చేసినట్టు సమాచారం.

# ఢిల్లీ తల్కోటరా స్టేడియంలో బాగెదరి న్యాయ సమ్మేళనం సభలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**







న్యాయ సమ్మేళనంలో దేశ వ్యాప్తంగా విచ్చేసిన వెనుకబడిన తరగతుల ముఖ్య నేతల సోదర సోదరీమణులకు తెలంగాణ రాష్ట్రం తరుపున స్వాగతం.
2022 లో బీసీ కుల గణన కీ వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేశారు.
భారత్ జోడోయాత్ర లో రాహుల్ గాంధీ జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ ఎవరెంతో వారికంతా సామాజిక న్యాయం జరగాలని చెప్పారు.
తెలంగాణ లో మన ప్రభుత్వం ఏర్పడగానే కుల గణన సర్వే చేశాం కేంద్ర ప్రభుత్వం దానిని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.
నేను చాలా అదృష్టవంతుండిని ఎన్.ఎస్ యు. ఐ, సైనికుడిగా ఎన్నో పోరాటాలు చేశాను 2009-14 వరకు ఎంపీ గా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాను.
తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీ మంత్రిగా బీసీ కుల గణన బిల్లు శాసన సభ లో పెట్టే అవకాశం దక్కింది.
రాహుల్ గాంధీ అభిప్రాయం ప్రకారం భవిష్యత్ లో ఓబీసీ లో బాగు కొరకు పోరాడతాను
మనమంతా బీసీలమంతా ఏకం కావాలి. బీజేపీ నీ సూటిగా అడుగుతున్న
రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.
మీరు దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలి ఇప్పుడు మీరు చేయకపోతే రాహుల్ గాంధీ నాయకత్వంలో మేము దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తాం.బీసీ ల రిజర్వేషన్ల విషయంలో మండల కమిషన్ తెస్తే కమండల్ అన్నారురాహుల్ గాంధీ న్యాయం గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోని వెనుకబడిన తరగతులకు న్యాయం జరుగుతుంది
మనమంతా ఐక్యంగా ఉండాలి.
మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణన చేసి తీరాల్సిందే ఏ ప్రభుత్వమైనా బీసీలకు తలవంచాల్సిందే.ఓబీసీ ల ఐక్యతకు అభివృద్ధికి రాహుల్ గాంధీ మద్దతు నిల్వండిసభకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు ముఖ్య నేతలు నాయకత్వం వహించండి.వచ్చే రోజులు వెనుకబడిన తరగతులవే అందరం ఐక్యంగా ఉందాం
మనకి వచ్చే రోజుల్లో న్యాయం జరుగుతుంది.

# విద్యతోనే సోషల్ డెవలప్?మెంట్ ఇంగ్లీషు ఇప్పుడు చాలా అవసరం:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే రాహుల్ గాంధీ సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ.
బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ పాత్ర అద్భుతం అన్నారు ఆయన.సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది. తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్.కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు రాహుల్ గాంధీ.

# బైపోల్ తో బీఆర్ఎస్ కు కొత్త చిక్కులు

## అసలు మ్యాటర్ ఇదే..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గ్రేటర్ హైదరాబాద్‌లో మరో ఉప ఎన్నిక ఖాయమైంది జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. బైపోల్‌లో పోటీపై గులాబీ పార్టీ ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. అయితే ఎమ్మెల్యే టికెట్ మాగంటి గోపీనాథ్ భార్యకు టికెట్ ఇవ్వాలని హైకమాండ్ ఆలోచిస్తున్న వేళ. రేసులోకి మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్‌తో పాటు, మాగంటి గోపీనాథ్ మొదటి భార్య కొడుకు వచ్చినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని అమెరికాలో ఉన్న మాగంటి కుమారుడు గులాబీ లీడర్లకు టచ్‌లోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అటు వజ్రనాథ్‌కు కూడా జూబ్లీహిల్స్ పై మంచి పట్టు ఉండటంతో, తాను రేసులో ఉన్నానంటూ కేడర్‌కు ఆయన డైరెక్షన్ ఇస్తున్నట్టు సమాచారం. దాంతో ఒకే ఫ్యామిలీ నుంచి ముగ్గురు టికెట్ కోసం వెయిటింగ్‌లో ఉండటంతో, బీఆర్ఎస్ హైకమాండ్ ఎటు తేల్చుకోలేక పోతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో మాగంటి గోపీనాథ్ సోదరుడు మాగంటి వజ్రనాథ్ కామెంట్స్ హాట్‌టాపిక్‌గా మారాయి. జూబ్లీహిల్స్ టికెట్ మాగంటి గోపీనాథ్ కుటుంబానిదే అన్నారు. తాను జూబ్లీహిల్స్ టికెట్ ఆశిస్తున్నట్టు చెప్పే ప్రయత్నం చేశారు. ఇందుకు కారణం లేకపోలేదు. మాగంటి గోపీనాథ్ బ్రతికి ఉన్న సమయంలో నియోజకవర్గంపై వజ్రనాథ్‌కు మంచి పట్టుంది. నియోజకవర్గంలో పోల్ మేనేజ్‌మెంట్ అంతా వజ్రనాథ్ చూసేవారట. ప్రతి డివిజన్‌లోనూ ఆయనకు భారీ అనుచరగణం ఉంది. ప్రస్తుతం మాగంటి ఫ్యామిలీ నుంచి మొదటి భార్య కొడుకు టికెట్ ఆశిస్తుండటం. హైకమాండ్ గోపినాథ్ భార్యకు టికెట్ ఇస్తే, ఫ్యామిలీ పరువు బజారున పడే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకే తనకు టికెట్ ఇవ్వాలని వజ్రనాథ్ గులాబీ హైకమాండ్‌కు సందేశం పంపినట్టు తెలుస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరింది. అంతకుముందు 2014 టీడీపీ తరుపున 2018లో టీఆర్ఎస్ తరుపున ఎన్నికల్లోనూ మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. దాంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం గులాబీ పార్టీకి అడ్డగా మారింది. కానీ ఆయన తర్వాత, బీఆర్ఎస్‌లో అలాంటి స్ట్రాంగ్‌లీడర్ లేకుండా పోయారు. అంతకుముందు 2009 ఎన్నికల్లో మాత్రం జూబ్లీహిల్స్ నుంచి పీజేఆర్ కొడుకు విష్ణువర్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అయిన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓడిపోయారు. దాంతో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. ఇప్పుడు మాగంటి ఫ్యామిలీకి టికెట్ ఇవ్వని పక్షంలో తన పేరును పరిశీలించాలని హైకమాండ్‌ను ఆయన కోరుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు జూబ్లీహిల్స్ టికెట్ ఆశిస్తున్న వారిలో రావుల శ్రీధర్ రెడ్డి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ మాగంటి ఫ్యామిలీ టికెట్ ఇవ్వకపోతే, తన పేరును పరిశీలించాలని గులాబీ హైకమాండ్‌ను కోరుతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి రావుల శ్రీధర్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో మంచి పట్టుంది. గత శాసనసబ ఎన్నికల సమయంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కానీ బీఆర్ఎస్ హైకమాండ్ మాగంటి గోపికే టికెట్ ఇచ్చింది. ఆ తర్వాత ఓసారి రావుల శ్రీధర్ రెడ్డికి మాగంటి గోపినాథ్ అప్పట్లో స్ట్రాంగ్ వార్నింగ్ సైతం ఇచ్చినట్టు సమాచారం. అప్పట్లో ఇద్దరు నేతలకు సర్ది చెప్పడంతో సైలెంట్ అయ్యారు. మొత్తానికి జూబ్లీహిల్స్ టికెట్ పంచాయితీ బీఆర్ఎస్ పార్టీకి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది.

# ప్రభుత్వ పాలసీల మీద మాట్లాడాను, మా పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించాను.

## చిల్లరగాళ్ల కి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు

## వైఎస్ఆర్సీపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ ఎస్ రఘురామిరెడ్డి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వ పాలసీల మీద నేను మాట్లాడాలని అలాగే మా పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించానని వైయస్సార్ సిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మైదుకూరులో మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు.కొంతమంది వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని టినివా పట్టించుకోనన్నారు.ఏదైనా ఎమ్మెల్యే మాట్లాడితే వివరణ ఇవ్వండి చిల్లరగాళ్ళకి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పానన్నారు. వాటన్నిటిని నేను లెక్క చేయను డోంట్ కేర్ అన్నారు.ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పట్టించుకోవడం లేదన్నారు.రైతులకు యూరియా కొరత ఉందని.. ఇప్పుడు పంట పండించుకునే సమయం ఆసన్నమైందన్నారు..జీలుగలు కావాలని రైతులు అడుగుతున్నారన్నారు. మా ప్రభుత్వంలో విత్తనాల కొరతలేదన్నారు.ప్రస్తుతం వరికి గిట్టుబాటు ధర లేదు.. యూరియా దొరకడం లేదు.. మందు పుష్కలంగా దొరుకుతోందన్నారు.ఎవరైనా ఏదైనా మాట్లాడితే కక్ష సాధింపు తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు.
ఐదు సంవత్సరాల క్రితం ఉన్న స్తంభాల కోసం కేసు పెట్టారన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ జడ్పీ వేలంపాటలో అత్యధిక ధరకు పాడుకొని షాపులు తీసుకున్నాడన్నారు. మైదుకూరులో అదొక్కటే రోడ్డుపైకి ఉందా మిగతావి కనపడలేదా.. ఇది కచ్చే సాధింపు కాదా.. అన్నారు.
కక్ష సాదింపు తో ఒకరి మాటలు విని అధికారులు తప్పు చేస్తే అనుభవించాల్సింది మీరే..తప్పు చేస్తే చర్యలు తీసుకోండన్నారు.మంత్రి అచ్చం నాయుడు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నాడన్నారు.
నిరుద్యోగ భృతి అన్నారు ఒకరికైనా ఇచ్చారా..అని ఆయన ప్రశ్నించారు.మా ప్రభుత్వంలో ప్రతి నెల పింఛన్లు వాలంటీర్లు ఇచ్చేవారని. నేడు ముఖ్యమంత్రి ఇస్తున్నాడన్నారు.ప్రభుత్వం 14 మాసాలలో 1,85,000 కోట్లు అప్పు చేసిందన్నారు..గత ప్రభుత్వంలో జగన్ అప్పు చేస్తే శ్రీలంక అవుతుందనే వారు.. లక్షల కోట్లు ప్రజలకు పంచారన్నారు, మరి ఇప్పుడే పరిస్థితి వస్తుందో అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మైదుకూరు మున్సిపాలిటీలో ఏం అభివృద్ధి జరిగిందిని. ఐదు కోట్ల రూపాయల పనులైన జరిగాయా.. అని ఆయన ప్రశ్నించారు.మా ప్రభుత్వంలో లిక్కర్ పాలసీ ప్రభుత్వం ద్వారా జరిగిందన్నారు.కట్టుకథల అల్లి ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆయన ఎద్దేమో చేశారు.
నేడు ప్రభుత్వంలో ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లకు నమ్మకం లేకుండా పోయిందన్నారు.అభివృద్ధి సంక్షేమం లేదు కక్ష సాధింపుమాత్రమే జరుగుతుందన్నారు..ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందని. మేము కాదు చెప్పేది టిడిపి నాయకులే తర్జనభజనలు పడుతున్నారన్నారు.
ప్రభుత్వం సుపరిపాల నా అని ప్రజల్లోకి వెళ్ల లేకపోతున్నారని.. కొద్ది రోజులు పోతే ప్రజలు నిలేసే రోజులు వస్తాయన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు సర్పంచులు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు పూర్తి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



మైదుకూరులో నాఫెడ్ సంస్థ ఏర్పాటు కోసం భూమి కేటాయించడం జరిగిందని మైదుకూరు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ప్రతాప్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సంస్థకు భూమి కేటాయించేందుకు కోసం కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకూమార్ యాదవ్ గారికి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి, రెవిన్యూ కార్యదర్శి జయలక్ష్మి గారికి, శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారికి, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్( పాత కలెక్టర్ లకు) ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు కోసం కృషి చేసిన దివంగత పోలుకోండారెడ్డి,డియన్ నారయణల ఆత్మకు శాంతి చేకూరాలని, గతంలోనాఫెడ్ సంస్థ మైదుకూరు రాక కోసం కృషి చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యన్ తులసిరెడ్డి,లెక్కల వెంకటరెడ్డి,గోశెట్టి వెంకటరమణ లకు ధన్యవాదాలు తెలిపారు. నాఫెడ్ సంస్థ ప్రస్తుతం మైదుకూరులో ఏర్పడబోతున్నది ఇదోక శుభపరిణామమని ఇందుకోసం ఖర్చులకు ఆర్థికంగా సహకరించిన వారికి రెవిన్యూ సిబ్బంది కి పాత్రికేయులకు సోషియల్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం. ఏఐఎస్ఎఫ్

**ఏపీ మోడల్ స్కూల్ ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ బాషా డిమాండ్**

**కౌతాళం ఉదయం న్యూస్::**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల నూతన జనరల్ బడి సమావేశం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గురు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, ముఖ్య ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం, విద్యా కాషాయకరణ ప్రైవేటీకరణ కార్పొరేటీ కరణ వ్యతిరేకంగా పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కౌతాళం మండలంలో ఏపీ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నటువంటి కౌతాళం మండలంలో విద్యారంగం అభివృద్ధి చెందాలంటే మండలంలో నేలకు ఉన్నటువంటి విద్యారంగా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలనుంచి విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు, కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు విన్నవించారు. ఈ జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి కౌతాళం మండలంలో నేలకున్న విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనను పక్కా ఏర్పాట్లు చేయండి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆగస్టు 1న కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి భూపేష్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా పెన్షన్ లబ్ధిదారుల కుటుంబాల ఇళ్ళవద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో.. కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జిల్లాన్ఫిరే అధికారి ధర్మా రావు, మెప్మా, డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు గారి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



ప్రముఖ పారిశ్రామికవేత్త, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు గారి జన్మదిన సందర్భంగా ఈరోజు ఉదయం తిరుచానూరు రోడ్ లోని శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా డాక్టర్ పి సి రాయులు గారు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వాకర్ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజు అందరూ వాకింగ్ చేయాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు.
అలాగే వాకర్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగినది. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానానికి తిరుమల లో అన్నదాన ట్రస్ట్ కార్యక్రమానికి డాక్టర్ పి సి రాయులు గారి జన్మదిన పురస్కరించుకొని రూపాయలు 10,00,000(10 లక్షల రూపాయలు విరాళముగా ఇవ్వడం జరిగినది. అనంతరం గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో డాక్టర్ పీసీ రాయులు గారి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాడాక్టర్ పి సి రాయులు గారు హాజరయ్యారు, గౌరవ అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి గారు, అలాగే బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ గారు హాజరయ్యారు. మొదటగా కేక్ కట్ చేసి అనంతరం 1,000 మంది పేద ప్రజలకు అన్నదాన వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పిసి రాయులు గారు మాట్లాడుతూ నా జన్మదిన వేడుక సందర్భంగా అనేక కార్యక్రమాలు ఈరోజు నిర్వహించుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా అనేక నిరంతర కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా పేద విద్యార్థులకు పుస్తకాలు, కళాశాలలకు డెస్కులు, గ్రామీణ ప్రాంతాలలో అనేక వైద్య శిబిరాలు నిర్వహణ చేయడం జరిగిందని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక కార్యక్రమాలు చేశామని, కోవిడ్ సమయంలో అనేకమంది బాధితులకు సహాయ సహకారాలు అందించామని, రాయలసీమ జిల్లాలలో అనేక కార్యక్రమాలు పేద ప్రజలకు నిర్వహించామని, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు సాయంత్రం తిరుపతిలోని కచపి ఆడిటోరియంలో కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతాయని, ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ గౌరవనీయులు డాక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్ గారు హాజరు అవుతారని, తిరుపతి జిల్లా కలెక్టర్ గారి ద్వారా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు లాంచింగ్ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సినీ హీరోయిన్ శ్రీమతి నిరోషా , అలాగే స్థానిక శాసనసభ్యులు, స్థానిక నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పుర ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు చామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ పి సి రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, తిరుపతి జిల్లాలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వారికి ఆ భగవంతుడు మంచి ఆయుష్ ను ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.
టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూడాక్టర్ పిసి రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ వారిని అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎం ఎల్ నాయుడు, విజయ్ కుమార్, జయదేవ రాజు, ఉమాపతి, డాక్టర్ రెడ్డప్ప, డాక్టర్ ఏ ఆర్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, బండి మధుసూదన్ రెడ్డి, గాదే సుబ్రహ్మణ్యం రెడ్డి, కే విజయభాస్కర్ రెడ్డి, ట్రస్ట్. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమారస్వామిని అభినందించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 25 :**



గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు ని పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమదన కుమారస్వామి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెండవ సారి ఏకగ్రీవంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ కు ప్రెసిడెంట్ గా ఎన్నిక అయిన కమదన కుమారస్వామి కి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు కి చిరు సత్కారం చేసినారు. ఈ కార్యక్రమం లో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు సీనియర్ న్యాయవాది రెడ్డి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం




**ఉదయం న్యూస్ రాజు**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ రామకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడ నగరంలో ధర్నా చౌక్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పి.డి ఎస్.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జాతీయ కన్వీనర్ రామకృష్ణ, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ స్కాలర్షిప్లు నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్దభవనాల్లో ఆకలి కేకలతో అలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగళం పాదయాత్రగా ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విదేశీ పర్యటనలు చేయడం దారుణమని అన్నారు. విద్యార్థి విద్యార్థులు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు . 2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు ,రాష్ట్ర నాయకులు సోమశేఖర్ ,షాహీద్,నవీన్, వినోద్,కిరణ్,వంశీ, వివిధ జిల్లాల జిల్లాలో ప్రతిరిధులు పాల్గొన్నారు.




## శివోహం టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో శ్రీశైలం క్షేత్ర పరిధిలోని పాతాళగంగ మెట్ల దగ్గరలోని కాలనీలో తిరుగుతూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మూడు సంవత్సరాలు దాటి ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతుంటే,సుబ్బయ్య అనే వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి శివోహం టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ట్రస్టు నిర్వాహకులు అంతిరెడ్డి అరవింద రెడ్డి వారి కుటుంబానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా వారికి కొంత ధైర్యాన్ని ఇస్తూ వైద్యానికి,ఖర్చుపెట్టినటువంటి బిల్లులని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నుండి ఇప్పించే ప్రయత్నం చేద్దామని హామీ ఇవ్వడం జరిగింది. అదే కాలనీలోని మరో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినటువంటి కుటుంబాన్నికీ పింఛన్ రావడంలేదని వారు బాధపడుచుండగా విషయాన్ని తెలుసుకొని, వారికి చిన్న ఆర్థిక సహాయం అందిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త పింఛన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియపరుస్తూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాల విషయమై తెలియపరుస్తూ ఆ కుటుంబానికి ధైర్యం ఇవ్వ డం జరిగింది. అదే కాలనీలోని మరొక వృద్ధురాలు పూరి గుడిసె ని సందర్శించి, వారి వారి బాధలను తెలుసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల విషయమై పూర్తిగా అవగాహన కలిపిస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానాల పట్ల ఈరోజు శ్రీశైలం క్షేత్రంలో ప్రజల మధ్యలో అంతిరెడ్డి అరవింద రెడ్డి పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజల బాగోగులని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి, మరియు స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



తిరుపతికి చెందిన ఎల్వీ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ పి.సి.రాయల్ గురువారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు .అదేవిధంగా బెంగుళూరుకు చెందిన శ సుకుమార్ అనే భక్తుడు శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని (స్విమ్స్) పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవోకార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

## శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన TUCI ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



సుండిపెంట లో స్థానిక ఏపీ జెన్కో గెస్ట్ హౌస్ నందు నందు TUCI ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి కలసి ప్రజల సమస్యలపై వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ సుండి పెంట గ్రామంలో పరిశుద్ధ కార్మికులకు గత ఐదు నెలలుగా జీతాలు రాలేదని వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలో వారి జీతాలు వచ్చేలా చూస్తానని ఇంటర్న్ రోడ్లు నియమించాలని ప్రభుత్వ హాస్పిటల్ నందు అంబులెన్స్ వైద్య సౌకార్యాన్ని మెరుగుపరచాలని స్థానికంగాప్రాథమిక హెల్త్ సెంటర్లో కొంతమంది డాక్టర్లు హెల్త్ సెంటర్ లేకపోవడంతో ప్రజలకు సేవలు అందించలేకపోతున్నారని తాత్కాలికంగా ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటుచేసి కొత్త భవనాన్ని నిర్మించాలని కోరారు. ప్రధానంగా నిరుపేద కుటుంబాల వారు చెంచు గిరిజనులు అనారోగ్య సమస్యలతో కొంత ఇబ్బంది పడుతున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చూడాలని మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని శ్రీశైలం పరిధిలో తోటమాలి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని మేకల బండ రాజీవ్ కాలనీ చెంచు మాణిక్యసరి మాత చెంచుగూడెం ఇక్కడ నివాసం ఉంటున్న చెంచులకు పక్క ఇల్లు నిర్మించాలని వారి సమస్యలు పరిష్కరించాలని స్థానికంగా ఎన్టీఆర్ గృహాలు ఏర్పాటు చేయాలని స్థానికంగా రోడ్లు విస్తరణ చేసి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనిఈ ఆయనకి వివరించగా స్పందించిన ఆయన తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించేలా చూస్తానని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కరింపబడేలా చూస్తానని ఆయన తెలిపారు ఆయన కలిసిన వారిలో %uఖజ×% వై శీను మల్లికార్జున. కే వెంకటేశం. పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 25 :**

గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలలో పాల్గొన్నారు. పిడుగురాళ్ల పట్టణం నందు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ ఆఫీసు వద్ద నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు (సిమెంట్ రోడ్డు)ను గురజాల శాసనసభ్యులు యరపతినేని శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పిడుగురాళ్ల మున్సిపల్ బిల్డింగ్ ని సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని (1) 4 వవార్డ్ మున్సిపల్ ఆఫీస్ క్రొత్త బిల్డింగు దగ్గర (ఎమ్మార్వో ఆఫీస్ ప్రక్కన),(2) 18 వ వార్డు ఐలాండ్ సెంటర్ (బాబాయ్ హోటల్ దగ్గర),(3)15వ వార్డు శ్రీ సత్య సాయి బాబా గుడి దగ్గర,(4) 21 వ వార్డు ఎస్బిఐ ఎటిఎం దగ్గర (శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రక్కన), (5)24 వ వార్డు జమున స్కూల్ దగ్గర,(6)28వ వార్డు గుంటూరు బస్టాండ్ దగ్గర,(7) 28 వ వార్డు చింతల వారి బజారు దగ్గర ( శ్రీనివాస్ ఎంటర్ప్రైజెస్ వెనక)(8) 29వ వార్డు మదర్స ఎదురు,(9)27వ వార్డు రజక కాలనీ (మదేల్ స్వామి గుడి వెనుక),(10)33 వ వార్డు ఎస్సీ కాలనీ దగ్గర,(11) 31 వ వార్డు పాటి గుంతల (ఉస్మాన్ ఆఫీస్ ఎదురు బజారు),(12) 5 వ వార్డు సుందరయ్య కాలనీ దగ్గర. పూర్తి అయినవి. తదుపరి శుక్రవారం సాయంత్రం 5:30 ని.లకు మన పిడుగురాళ్ల పట్నంలోని 15 మరియు 18 వార్డులలో "సుపరిపాలన-తొలి అడుగు" కార్యక్రమం సందర్భంగా డోర్ టు డోర్ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు గుడ్‌న్యూస్ సర్కార్..



తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.. వివిధ శాఖల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి శుభవార్త అందిస్తోంది. ప్రస్తుతం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 12,055 మంది కాంట్రాక్టు, ఫిక్స్‌డ్ టెన్యూర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసును వచ్చే మార్చి 31, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కీలక నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం పథకాల్లో, వివిధ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఈ సిబ్బందికి ఎంతో ఊరట కలిగించింది. గత మార్చి 31, 2025తో వీరి సర్వీసు గడువు ముగియగా, ఇప్పుడు ఏప్రిల్ 1, 2025 నుండి వచ్చే మార్చి 31, 2026 వరకు పొడిగించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ పంపిన సిఫార్సులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని.. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

**వైద్య శాఖలోనూ ఇదే తరహాలో..**

కేవలం పంచాయతీరాజ్ శాఖకే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రభుత్వం ఇంతకుముందు వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసును కూడా పొడిగించింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న సిబ్బందికి భద్రత కల్పించడం ద్వారా వైద్య సేవలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంలో.. ముఖ్యంగా కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ఈ సిబ్బంది అద్భుత సేవలు అందించారు. వారి సేవలను గుర్తించి.. పని భద్రతను కల్పించాలనే ఉద్దేశంతో వైద్య శాఖలోని ఒప్పంద ఉద్యోగుల సర్వీసును పొడిగించారు.

పంచాయతీరాజ్, వైద్య శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు పొడిగింపు నిర్ణయం ప్రభుత్వ విధానంలో ఒక స్పష్టమైన పోలికను చూపుతుంది. ఈ రెండు నిర్ణయాలు కూడా ఉద్యోగ భద్రతను కల్పించడం, ప్రభుత్వ కార్యక్రమాలకు నిరంతరాయంగా సేవలను అందించడం లక్ష్యంగా చేసుకున్నాయి. రెండు సందర్భాల్లోనూ, కాంట్రాక్ట్ వ్యవధి ముగియనున్న నేపథ్యంలో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం గుర్తించి సానుకూలంగా స్పందించింది.

పంచాయతీరాజ్ శాఖలో కేంద్ర పథకాల అమలుకు, వైద్య శాఖలో ప్రజారోగ్య సేవలకు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండటం అత్యవసరం. ఈ పొడిగింపులు ఆయా రంగాల్లోని సేవలకు ఆటంకం కలగకుండా చూస్తాయి. ఈ నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థికంగా ఒక స్థిరత్వాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తాయి.

ఈ పొడిగింపులు తాత్కాలిక ఊరటను ఇస్తున్నప్పటికీ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితే బాగుంటుందనేది ఉద్యోగ సంఘాల డిమాండ్. మొత్తంగా.. ఈ నిర్ణయాలు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు, ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తున్నాయి. మొత్తంగా వివిధ విభాగాల్లో పని చేస్తున్న వీరు.. ఎప్పుడెప్పుడు తమ ఉద్యోగాలు ఉంటాయో.. పోతాయో అని మదనపడే వారికి భారీ ఊరట అని చెప్పవచ్చు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు..
## తస్మాత్ జాగ్రత్త

తెలంగాణ: డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో మోసాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్‌లో రూ.83 లక్షలు కాజేసిన బొమ్మిడిశెట్టి హరిబాబును జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. తాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో పనిచేశానని నమ్మబలికి.. 83 మంది నుంచి రూ.లక్ష చొప్పున వసూలు చేశాడు. ఆ డబ్బుతో ఇల్లు కట్టినట్టు గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం పేదలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న సంగతి తెలిసింది. పేదలు ఇండ్లు నిర్మించుకోవటానికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తోంది. అయితే ఈ ఇండ్ల కోసం గ్రామాల్లో కొందరు పైరవీలు చేస్తున్నారు. అర్హతలు లేకున్నా.. ఇండ్ల మంజూరు కోసం అప్లికేషన్లు పెట్టుకుంటున్నారు. ఇదే అదనుగా మధ్యలో దళారులు ఎంటర్ అవుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని కమీషన్ తీసుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో పాటు పలు ప్రాంతాల్లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పేదలకు పంపిణీ చేయలేదు. దీంతో కొందరు కేటుగాళ్లు ఆ ఇండ్లను ఇప్పిస్తామని అందినకాడికి దోచుకుంటున్నారు. తాజాగా.. హైదరాబాద్ నగరంలో రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి రూ.83 లక్షలు వసూలు చేసిన కేటుగాడిని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. తాను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్నానని నమ్మబలికి, 83 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. లక్ష చొప్పున ఈ మోసానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మండలం రెడ్డినగర్‌కాలనీకి చెందిన బొమ్మిడిశెట్టి హరిబాబు అనే వ్యక్తి గతంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశాడు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తానని, అందుకు రూ.లక్ష కమీషన్‌గా ఇవ్వాలని బాధితులను నమ్మించాడు.

జీడిమెట్లకు చెందిన తైలం రమేశ్, హరిబాబును నమ్మి రూ.లక్ష ఇచ్చాడు. అయితే డబ్బులిచ్చి నెలలు గడుస్తున్నా అర్హుల జాబితాలో తన పేరు రాకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించి జీడిమెట్ల పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ నెల 14న కేసు నమోదు చేశారు. తనతో పాటు మరో 83 మంది నుంచి రూ.83 లక్షలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో హరిబాబుతో పాటు గడ్డం శ్రీధర్ అనే వ్యక్తి కూడా డబ్బు వసూలు చేసినట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు.

# రైతాంగానికి కేంద్రం శుభవార్త..



తెలంగాణ: రైతులకు కేంద్రం భారీ శుభవార్త చెప్పింది! రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, 20 వేల వ్యవసాయ పంపులను మంజూరు చేసింది. పీఎం కుసుమ్ యోజన పథకంలో భాగంగా వీటిని కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సౌరశక్తిని సరిగా వినియోగించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఈ పథకం ద్వారా రైతులు తమ భూముల్లోనే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. పెట్టుబడి సాయం కింద ఎకరానికి ఇంతని ఆర్థిక సాయం అందించడమే కాక.. పంటలకు మద్దతు ధర కల్పించడం.. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తున్నాయి. వీటితో పాటుగా వ్యవసాయంలో అత్యాధునిక పనిముట్ల వినియోగాన్ని.. అధునాతన పంటల సాగును ప్రోత్సాహించడానికి అనేక పథకాలను తీసుకు వచ్చాయి. అలానే రైతన్నలకు ప్రత్యేకంగా లోన్లు మంజూరు చేస్తున్నాయి. సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నాయి. ఇలా అన్నదాతల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా తెలంగాణ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. ఆ వివరాలు..

కేంద్రం ప్రభుత్వం తెలంగాణ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. రాష్ట్రానికి 450 మెగావాట్ల కొత్త సోలార్ ప్లాంట్లు, 20 వేల సోలార్ వ్యవసాయ పంపులు మంజూరు చేసినట్టు కేంద్ర గనుల, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి కుసుమ్ యోజన పథకంలో భాగంగా వీటిని మంజూరు చేశారని చెప్పుకొచ్చారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. అలానే తెలంగాణ సర్కార్ సౌరశక్తి సామర్థ్యాన్ని సరిగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకంలో భాగంగా తెలంగాణ రైతాంగం కోసం రాష్ట్రానికి అదనంగా 450 మెగావాట్ల డీసెంట్రలైజ్డ్ గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లకు ఆమోదం తెలిపింది. అలానే తెలంగాణలోని అన్నదాతల కోసం కేంద్రం ప్రభుత్వం 20 వేల సోలార్ పంపుసెట్లను కూడా మంజూరు చేసింది. ఇందుకుగాను కేంద్ర పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పీఎం కుసుమ్ పథకం 2026 వరకు అమల్లో ఉంటుంది. దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరుతున్నాను' అని చెప్పుకొచ్చారు.

కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణకు అపారమైన సౌరశక్తి ఉందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి సరైన దిశలో వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకువచ్చిన పీఎం కుసుమ్ పథకం.. 2026తో ముగుస్తుంది. అయితే ఇప్పటివరకు తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో దీని అమలు శూన్యంగా ఉంది. ప్రభుత్వం ఇకనైనా ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాను. పీఎం కుసుమ్ పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నది నూటికి నూరు శాతం నిజం' అంటూ విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన పీఎం కుసుమ్ స్కీమ్ ద్వారా అన్నదాతలు తమ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పంపులకు స్వయంగా కరెంట్‌ని ఉత్పత్తి చేసుకోవచ్చు. అలానే మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి అదనపు ఆదాయ వనరుగా కూడా మార్చుకోవచ్చు. దీని ద్వారా డీజిల్ ఆధారిత పంపుల నుంచి విముక్తి లభిస్తుంది. పర్యావరణానికి మేలు చేకూరుతుంది అని మోదీ పీఎం కుసుమ్ పథకం ప్రారంభం సందర్భంగా చెప్పుకొచ్చారు.

## వరంగల్‌కి పంద్రాగస్టు కానుక..



తెలంగాణ: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వరంగల్‌ని తెలంగాణకు రెండో రాజధానిగా మార్చాలని భావిస్తోన్న రేవంత్ సర్కార్.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. దీనిలో భాగంగా వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వంటి పథకాల కోసం రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు ప్రత్యేక బహుమానం ఇచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోంది. పంద్రాగస్టు సందర్భంగా ఓరుగల్లుకి ప్రభుత్వం ప్రత్యేక గిఫ్ట్ ఇవ్వనుంది. అది ఏంటంటే.. ఈ ఏడాది ఆగస్టు 15న వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించనున్నారు. ఈమేరకు తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్.. వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి ఆమోదం తెలిపారు. ఓరుగల్లులో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి తాత్కాలిక బిల్డింగ్‌ను కేటాయించడమే కాక.. అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేశ్‌రంజన్‌కు విన్నవించారు. వారి ప్రతిపాదనకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు బుధవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలోని ఆఫీస్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కడియం, నాయిని రాజేందర్‌లు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జయేశ్‌రంజన్‌తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందుకోసం రేవంత్ సర్కార్.. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్‌హెచ్-163ని ఆనుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల విన్నపంపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ఆగస్టు 15న స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈక్రమంలోనే జిల్లాలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం ఆమోదం తెలిపారు. దీంతో పాటు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కూడా పచ్చజెండా ఊపారు. క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల దగ్గర 50 ఎకరాలు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్‌కు వివరించారు. అలానే జిల్లా నుంచి.. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులున్నారని ఎమ్మెల్యేలు సీఎంకు తెలిపారు. ప్రస్తుతం హనుమ కొండలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని.. అయితే ఇక్కడ అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరడంతో.. రేవంత్ అందుకు ఆమోదం తెలిపారు.

## ఎగతాళి చేసినా అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైంది



తెలంగాణ: ఉచిత ప్రయాణం తర్వాత బస్సుల్లో మహిళల ఆక్యుపెన్సీ 35 శాతం నుంచి 60 శాతానికి పెరిగిందని అన్నారు. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి మూతపడే పరిస్థితిలో ఉన్న ఆర్టీసీకి.. 200 కోట్ల జీరో టికెట్లతో ప్రాణం పోసిన ఉద్యోగులు, సిబ్బంది, కార్మికు లకు సీఎం అభినంద నలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ.. ఒక్క పథకం మాత్రం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అందించటం ద్వారా మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు, సంస్థకు కూడా పునర్వై భవం తీసుకొచ్చిందని ట్వీట్ చేశారు. కొంత మంది ఈ పథకాన్ని ఎగతాళి చేసినప్పటికీ.. ఇది ఆడబిడ్డల జీవితాల్లో ఆనందాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య 35 శాతం నుంచి 60 శాతానికి పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా పేద మహిళలు చిన్న పాటి ఆరోగ్య సమస్యలకు సైతం చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్ళే వారి సంఖ్య 31 శాతం పెరిగిందని, ఇది వారి ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ వివరాలను ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు స్వయంగా తెలియ జేయడం తనకు ఎనలేని సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రారంభమయ్యే నాటికి, ఆర్టీసీ పూర్తిగా మూతపడే పరిస్థితి ఏర్పడిందని, పేదవాడి ప్రగతి రథచక్రం చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే అపనమ్మకం నెలకొం దని సీఎం గుర్తు చేసుకున్నారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల నుండి నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు అండగా నిలబడి, ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు ముఖ్యమంత్రి శుభాకాం క్షలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ యాజమాన్యానికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తు లోనూ కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పథకం మహిళా సాధి కారతకు, ప్రజారోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడటంతో పాటు, ఆర్టీసీకి కొత్త ఊపిరినిచ్చిందని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ లోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. జీరో టికెట్ తీసు కోవటం ద్వారా సిటీ ఆర్డినర్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం



తెలంగాణ: కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 21 అడుగులకు చేరగా.. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం మునిగిపోయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఈరోజు (గురువారం) ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరుగుదలతో పాటు, రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు.

గోదావరిలో నీటిమట్టం పెరగడంతో భద్రాచలం దిగువన ఉన్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగిపోయింది. పర్ణశాల వద్ద సీత వాగులోకి నీరు చేరడంతో, పర్యాటకుల భద్రత దృష్ట్యా నార చీరల ప్రాంతానికి సందర్శకులను నిలిపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు కూడా వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం ఇదే స్థాయిలో కొనసాగితే, గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇక రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల వల్ల పలు జిల్లాలు ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాజధాని హైదరాబాద్‌లోనూ రోజంతా వర్షం పడుతూనే ఉంది, దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి, రోడ్లపై నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ములుగు జిల్లా వెంకటాపురంలో ఏకంగా 46.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లడంతో అనేకచోట్ల రోడ్లు తెగిపోయాయి, వరిపొలాలు నీట మునిగాయి. కరీంనగర్‌లోని కొన్ని కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి గురువారం నాటికి అల్పపీడనంగా మారిందని, దీని ప్రభావంతో మరో మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

## ఇంకా ఎన్నికలు రాలేదు.. అప్పుడే తెలంగాణాలో..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. మెదక్ జిల్లాలోని పలుగుగడ్డ గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండటంతో ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. హైకోర్టు తీర్పు మేరకు సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కోర్టు ఇచ్చిన గడువులో ఇప్పటికే నెల రోజులు పూర్తయ్యాయి. ఎన్నికల నిర్వహణకు మరో రెండు నెలల సమయం మాత్రమే ఉంది. దీంతో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వేగంగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే జిల్లా యంత్రాంగాం ఎన్నికల నిర్వహణకు సంబంధించి శరవేగంగా ఏర్పాట్లు చేస్తుంది.

ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. త్వరలోనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ఇంకా సర్పంచ్ ఎన్నికలు రానే లేదు.. అప్పుడే తెలంగాణలోని ఓ గ్రామంలో మాత్రం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ వివరాలు.. తెలంగాణాలో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రాష్ట్రంలోని ఓ గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. మెదక్ జిల్లా జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ గ్రామంలో ఇది చోటు చేసుకుంది. గ్రామస్తులు.. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే తమ గ్రామానికి సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నర్ర కనకయ్యను సర్పంచ్‌గా..



రాజ్‌కుమార్ అనే వ్యక్తిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నట్టు గ్రామస్తులు ప్రకటించారు. సర్పంచ్‌గా ఎన్నికైన కనకయ్య.. గ్రామంలో ఆలయం నిర్మించేందుకు తన స్వంత భూమిని ఇస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వల్ల అభ్యర్థులకు ఎన్నికల వ్యయం తప్పుతుందని అంటున్నారు.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం కొత్త ఓటరు జాబితాను తయారు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఈసారి రాష్ట్రంలో పంచాయతీలు, వార్డుల సంఖ్య మరింత పెరగటంతో పూర్తిస్థాయి పక్కా సమాచారంతో ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు అధికారులు తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ఇక తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్ అంశం ప్రధాన అడ్డంకిగా ఉంది. రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపి.. తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి అనుమతి కోసం పంపింది. బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆర్డినెన్స్ గవర్నర్ వద్దకు చేరుకోగా.. దానిపై ఆయన న్యాయ సలహా కోరారు. ఇది ఓ కొలక్కి వస్తే.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# 'పవర్'ఫుల్ లుక్స్‌లో రజనీకాంత్..



రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'కూలీ'. అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతి హాసన్, ఆమిర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన పాటలకు అనూహ్య స్పందన లభించింది. హైదరాబాద్ లో 'పవర్‌హౌస్' అనే మరో కొత్త సాంగ్ ని రిలీజ్ చేశారు. దీనికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ పవర్ ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. అరివు లిరిక్స్ రాయడంతో పాటుగా అనిరుధ్ తో కలిసి పాట పాడారు. మంగళవారం రాత్రి విడుదలైన ఈ సాంగ్ యూట్యూబ్ లో మిలియన్ల వ్యూస్ తో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

# 25 కేజీలు తగ్గిన బోనీకపూర్..



బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ తాజా లుక్‌తో నెటిజన్లను ఆశ్చర్యపరిచారు. జిమ్‌కి వెళ్లకుండానే రెండు నెలల్లో ఏకంగా 25 కిలోల బరువు తగ్గారు. ఈ వయసులో (69) ఇలాంటి మార్పు సాధించడంపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కఠినమైన డైట్ పాటించడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఫ్రూట్స్, జ్యూస్, జావర్ రొట్టెలు, సలాడ్స్, సూప్‌లతో కూడిన తేలికపాటి ఆహారమే తీసుకున్నానని చెప్పారు. పార్టీలు, ఫంక్షన్లకు దూరంగా ఉండటం కూడా సహాయపడిందని వెల్లడించారు. డెడికేషన్, మనోధైర్యంతో ఎవరైనా మారవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

ఈరోజుల్లో జనాలకి బరువు పెరగడం అనేది పెద్ద సమస్యగా మారిపోయింది. శరీరం ఎత్తు, వయసుకి తగినట్లుగా బరువు మెయింటెన్ చేయాలని డాక్టర్లు చెబుతుంటారు. బరువు ఎక్కువగా పెరిగితే ఎన్నో అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో ప్రజలు వ్యాయామాలు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్స్‌తో చేసిన వంటకాలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకు నేందుకు శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇక సినీ సెలబ్రెటీలు అయితే ఎంత వయసొచ్చినా స్లిమ్‌గా యంగ్‌గా కనిపిస్తుంటారు. కొందరేమో సినిమాల కోసం బరువు పెరగడం, తగ్గడం చేస్తుంటారు. అయితే ఇదంతా డైటీషియన్స్, పర్సనల్ ట్రైనర్స్ మార్గదర్శకత్వంలో చేస్తుంటారు.

ఇటీవల తమిళ నటుడు శింబు 10 రోజుల్లోనే ఏకంగా 10 కిలోల బరువు తగ్గినట్లు వార్తల్లో చూశాం. ఓ సినిమా కోసం శింబు అలా ట్రై చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తాజాగా బాలీవుడ్ సీనియర్ నిర్మాత, అతిలోక సుందరి శ్రీదేవి భర్త అయిన బోనీ కపూర్ తన లుక్‌తో అందరినీ ఆశ్చరపరిచారు. రెండు నెలల్లో ఆయన ఏకంగా 25 కిలోల బరువు తగ్గిపోయారు. అదికూడా జిమ్‌కి వెళ్లకుండానే. ఆయన లేటెస్ట్ ఫోటోలు చూసిన నెటిజన్లు షాకవుతున్నారు. అసలు ఈయన బోనీ కపూరేనా అని అనుమానం కూడా పడుతున్నారు. కొందరేమో ఫోటోలు ఎడిటింగ్ చేశారేమోనని కామెంట్లు పెడుతున్నారు.

కేవలం డైట్ ప్లాన్‌తో ఇది సాధ్యమైందని బోనీ కపూర్ చెబుతున్నారు. 'మార్నింగ్ ఫ్రూట్స్‌తో పాటు జ్యూస్‌లు, జావర్ రోటీ మాత్రమే తీసుకున్నా. లంచ్, డిన్నర్‌లో ఓన్లీ సలాడ్స్, సూప్‌లు తీసుకున్నారు. చాలా తేలికపాటి ఆహారం తీసుకోవడంతో పాటు అందులో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. కొద్దిరోజులు పార్టీలు, ఫంక్షన్స్‌కి చెక్ పెట్టేశా. నా ఈ మార్పు వెనుక ప్రత్యేక శిక్షణ గానీ, మాయ గానీ లేదు. ఎలాగైనా బరువు తగ్గాలన్న డెడికేషన్, మనోధైర్యం మాత్రమే ఉన్నాయి. జిమ్‌కి వెళ్లకుండానే ఎవరైనా ఇలా మారొచ్చు. కానీ దానికి సరైన సన్నద్ధత, సంకల్పం ఉండాలి' అని తెలిపారు. బోనీ కపూర్ వయసు 69 ఏళ్లు. ఈ వయసులో ఆయన ఇలాంటి డైట్ పాటించి 25 కిలోల బరువు తగ్గడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది నిజంగా గొప్ప విషయం.. మిమ్మల్ని చూసి చాలామంది ఇన్‌స్పైర్ అవుతారంటూ పొగిడేస్తున్నారు.



# మహేష్ బాబు మెచ్చిన రొమాంటిక్ డ్రామా..

స్టార్ కాస్టింగ్ లేకుండానే 'సైయారా' చిత్రం బాలీవుడ్‌లో సంచలనం సృష్టిస్తోంది. మోహిత్ సూరి దర్శకత్వంలో, అహాన్ పాండే, అనిత్ పడ్డా జంటగా నటించిన ఈ రొమాంటిక్ డ్రామాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సైతం ఈ సినిమాను మెచ్చుకోవడంతో తెలుగు ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ సినిమా విడుదలైన ఐదు రోజుల్లోనే రూ.150 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. స్టార్ కాస్టింగ్ లేకుండా, పెద్దగా ప్రచారం లేకుండా థియేటర్లలోకి వచ్చిన 'సైయారా' సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. ఎలాంటి అంచనాలు లేకుండా జులై 18న



రిలీజైన ఈ హిందీ చిత్రం.. ఇప్పుడు టాక్ ఆఫ్ ది బాలీవుడ్ గా మారింది. ప్రస్తుతం బీటౌన్ లో ఎక్కడ చూసినా ఈ సినిమా గురించే మాట్లాడుకుంటు న్నారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ చిత్రం గురించే డిస్కస్ చేసుకుంటున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సైతం ఈ సినిమాకి ఫిదా అవ్వడంతో తెలుగు ప్రేక్షకుల దృష్టి కూడా పడింది. బాలీవుడ్ డైరెక్టర్ మోహిత్ సూరి దర్శకత్వంలో 'సైయారా' సినిమా తెరకెక్కింది. మోహిత్ గతంలో 'ఆవారాపాన్' 'రాజ్' 'మర్డర్ 2' 'ఆషికీ 2', 'ఏక్ విలన్' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాలను రూపొందించారు. ఇప్పుడు తనదైన శైలి రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. యష్ రాజ్ ఫిలిమ్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమాతో అహాన్ పాండే, అనీత్ పడ్డా హీరో హీరోయిన్లుగా పరిచయమయ్యారు. అహాన్ మరెవరో కాదు.. నటుడు చంకీ పాండే సోదరుడైన చిక్కీ పాండే కొడుకు, హీరోయిన్ అనన్య పాండే కజిన్. అనీత్ ఇంతకముందు 'సలామ్ వెంకీ' అనే సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. ఈ క్రమంలో సైయారాలో లీడ్ క్యారెక్టర్ ప్లే చేసింది. ఇద్దరూ తొలి ప్రయత్నంలోనే మంచి నటన కనబరిచి ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు.

'సైయారా' అనేది ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీ. గొప్ప మ్యూజిక్ కంపోజర్ కావాలని కలలు గనే క్రిష్ కపూర్ (అహాన్ పాండే), వాణి బాత్రా (అనీత్ పడ్డా) అనే జర్నలిస్ట్ మధ్య నడిచే ప్రేమ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూపించారు. వారి ప్రేమకథలో అనేక సవాళ్లు, ఎత్తుపల్లాలు ఉంటాయి. క్రిష్‌ని చూసి ఇష్టపడిన వాణీ, అతడితో పరిచయం పెంచుకుంటుంది. అది కాస్తా ప్రేమగా మారుతుంది. అప్పటికే మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వాణి లైఫ్ లోకి, మహేష్ అనే వ్యక్తి వస్తాడు. ఇంతకీ మహేష్ ఎవరు? అతడికి వాణికి సంబంధమేంటి? మహేష్ రాకతో క్రిష్‌లో వచ్చిన మార్పేంటి? క్రిష్-వాణిల ప్రేమ కథ చివరికి కంచికి చేరిందా లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

కథగా చెప్పుకుంటే 'సైయారా' సింపుల్ లవ్ స్టోరీనే. కానీ దీన్ని మనసుకు హత్తుకునే ఎమోషనల్ డ్రామాగా తీర్చిదిద్దారు మోహిత్ సూరి. తన స్క్రీన్ ప్లే ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేశారు. అహాన్ పాండే, అనీత్ పడ్డా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ.. వారి పరిణితి చెందిన నటనకు ప్రశంసలు దక్కుతున్నా యి. ప్రధాన నటీనటులతో పాటుగా సంగీతం కూడా ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సాంగ్స్ అన్నీ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. యూట్యూబ్ లో వీటికి మిలియన్ల కొలదీ వ్యూస్ వస్తున్నాయి. మిథూన్, సాచెట్-పరంపర, తనిష్క్ బాగ్చి, రిషబ్ కాంత్, విశాల్ మిశ్రా, ఫహీమ్ అబ్దుల్లా, అర్సాన్ నిజామీ వంటి సంగీత దర్శకులు ఈ సినిమా కోసం వర్క్ చేశారు. 'సైయారా' సినిమా నార్త్ లోనే కాదు సౌత్ లోనూ అదే మ్యాజిక్ క్రియేట్ చేస్తోంది. పలువురు సినీ ప్రముఖులు ఈ మూవీపై ప్రశంసలు కురిపించారు. మహేష్ బాబు, సుకుమార్ సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందాన్ని అభినందించారు. "సైయారా టీంకి టేక్ ఏ బౌ. హానెస్ట్ స్టోరీ టెల్లింగ్, అద్భుతమైన ప్రదర్శనలతో అత్యద్భుతంగా ఎంతో అందంగా తెరకెక్కించిన చిత్రం ఇది. తమ పాత్రలను అద్భుతంగా పోషించినందుకు అహాన్‌పాండే, అనీత్ పడ్డాలకు.. దర్శకుడు మోహిత్ సూరికి హృదయపూర్వక శుభాకాంక్షలు" అని మహేష్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ ట్వీట్ తర్వాత టాలీవుడ్ లో ఈ చిత్రానికి మంచి క్రేజ్ వచ్చింది. 5 రోజుల్లోనే రూ.150 కోట్లు...

'సైయారా' మూవీ బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 4 రోజుల్లోనే రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. 5 రోజుల్లోనే రూ.150 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి బాలీవుడ్‌కు కొత్త కళ తీసుకొచ్చింది. ఒక లవ్ స్టోరీ ఈ రేంజ్ లో వసూలు చేయడమంటే మామూలు విషయం కాదు. ట్రెండ్ చూస్తుంటే రానున్న రోజుల్లో మరిన్ని కలెక్షన్స్ వస్తాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శ్రీలీలతో షూటింగ్..

శివ కార్తికేయన్, సుధా కొంగర కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పరాశక్తి. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ 1965 బ్యాక్‌డ్రాప్‌లో పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. దాదాపు ?150-250 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ షూటింగ్ లో ఓ టాలీవుడ్ హీరో జాయిన్ అయినట్లుగా తెలుస్తోంది.

తెలుగులో మంచి మార్కెట్ క్రియేట్ చేసుకున్న తమిళ హీరోలలో శివ కార్తికేయన్ ఒకరు. గతేడాది 'అమరన్' సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్.. 'పరాశక్తి' అనే భారీ చిత్రంతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆకాశం నీ హద్దురా' ఫేమ్ సుధా కొంగర దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. అదేంటంటే, ఈ సినిమాలో ఓ టాలీవుడ్ హీరో కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది.

శివ కార్తికేయన్ కెరీర్ లో మైలురాయి సిల్వర్ జూబ్లీ సినిమా 'పరాశక్తి'. ఇందులో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇది ఆమెకు కోలీవుడ్ డెబ్యూ. జయం రవి మోహన్, అథర్వ మురళి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరితో పాటుగా రానా దగ్గుబాటి కూడా కీ రోల్ ప్లే చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్స్ నుంచి ఇటీవల ఓ వీడియో లీకైంది. ఇందులో రానా స్టైలిష్ లుక్‌లో కనిపించి అభిమానులను సర్ప్రైజ్ చేశారు. గడ్డం తీసేసి గుబురు మీసాలతో రానా



కొత్త లుక్‌లో ఆకట్టుకున్నారు. శివ కార్తికేయన్ కూడా దాదాపు అదే తరహా లుక్‌లో ఉండటం ఈ సినిమా నేపథ్యంపై ఆసక్తి రేపుతోంది. శివ కార్తికేయన్ నటించిన 'రెమో', 'వరుణ్ డాక్టర్', 'కాలేజ్ డాన్' 'అమరన్' లాంటి సినిమాలు తెలుగులోనూ మంచి విజయం సాధించాయి. దీంతో ఇప్పుడు 'పరాశక్తి' మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. రానా దగ్గుబాటి లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఈ సినిమాకు తెలుగులో కూడా మంచి బజ్ తీసుకురానుంది. ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్ షూటింగ్ లో రానాతో పాటుగా శ్రీలీల కూడా పాల్గొంటున్నట్లు సమాచారం అందుతోంది.

ఇప్పటికే విడుదలైన 'పరాశక్తి' టైటిల్ టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. అందులో శివ కార్తికేయన్ ఒక విద్యార్థి నాయకుడిగా కనిపించనున్నారని తెలుస్తోంది. "సైన్యమై కదిలిరా... పెను సైన్యమై కదిలిరా..." అంటూ అతడు చెప్పే డైలాగులు టీజర్‌లో హైలైట్ గా నిలిచాయి. 1965 బ్యాక్ డ్రాప్ లో వాస్తవ సంఘటన ఆధారంగా ఒక పొలిటికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు సమాచారం. సుమారు 150-250 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

'పరాశక్తి' చిత్రాన్ని డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆకాష్ భాస్కరన్, తిరుచిరాపల్లి నిర్మిస్తున్నారు. జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుందని వార్తలు వస్తున్నాయి. దళపతి విజయ్ చివరి సినిమా 'జననాయగన్' కూడా పొంగల్ సీజన్ లోనే షెడ్యూల్ చేయడంతో, దీనికి పోటీగా శివ కార్తికేయన్ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకొస్తారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై డైరెక్టర్ సుధా కొంగర స్పందిస్తూ.. విడుదల తేదీ నిర్ణయం పూర్తిగా నిర్మాతల చేతుల్లో ఉందని వివరణ ఇచ్చారు. త్వరలోనే రిలీజ్ డేట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# "వీరమల్లు'పై కనకవర్షం కురవాలి'..




పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' సూపర్ హిట్ కావాలని వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. "హరిహర వీర మల్లు సూపర్ డూపర్ హిట్టై కనక వర్షం కురవాలని కోరుకుంటున్నాను" అంటూ బుధవారం ఉదయం ట్వీట్ చేశారు. దీంతో నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. పవన్ అంటే భయమొచ్చిందా? నువ్వు కూడా ఫస్ట్ డే ఫస్ట్ షోకి వెళ్తావా? అంటూ కామెంట్లు చేశారు. అయితే కొన్ని వర్గాలు అంబటి హుందాతనాన్ని ప్రశంసిస్తూ, సినిమాని రాజకీయంతో కలపకూడదని అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ ట్వీట్ ప్రస్తుతం ఆన్‌లైన్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా ' హరిహర వీరమల్లు ' చిత్రం గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అంతకుముందే బుధవారం రాత్రి తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు ప్రదర్శించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సినిమాకి సంబంధించి టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ప్రీమియర్ షోలు, ఫస్ట్ డే కలిపి ఈ చిత్రం రికార్డు స్థాయిలో కలెక్షన్లు రాబట్టే అవకాశముందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

'హరిహర వీరమల్లు' చిత్రం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో సందడి వాతావరణం నెలకొంది. జనసేన పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఈ చిత్రానికి ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సినిమాని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేలా జన సైనికులు కృషి చేయాలని పిలుపునిస్తున్నారు. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేష్ బుధవారం ట్వీట్ చేశారు. 'మా పవన్ అన్న సినిమా విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేను సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ ఆయన పేర్కొన్నారు.



అయితే మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. 'పవన్ కళ్యాణ్ గారి "హరిహర వీర మల్లు" సూపర్ డూపర్ హిట్టై కనక వర్షం కురవాలని కోరుకుంటున్నాను' అంటూ ఆయన బుధవారం ఉదయం ట్వీట్ చేశారు. దీంతో నెటిజన్లు కామెంట్లతో ఆయన్ని ఆడేసుకుంటున్నారు. 'పవన్ అంటే ఇప్పుడు భయం పుట్టిందా.. సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నావ్, అసలు ఇది అంబటి రాంబాబు పేజీయేనా.. లేక ఫేకా, నువ్వు కూడా తొలిరోజే సినిమా చూసి రివ్యూ ఇవ్వు రాంబాబు, నువ్వు విషెస్ చెప్పినా చెప్పకపోయినా 'హరిహర వీరమల్లు' సూపర్‌హిట్ అవుతుంది, వైసీపీ నేతల్ని జైల్లో వేస్తున్నారని కాళ్లబేరానికి వచ్చావా రాంబాబు' అంటూ వరుస కామెంట్లతో రెచ్చిపోతున్నారు. మరోవైపు అంబటి రాంబాబు హుందాతనంతో సినిమా హిట్టు కావాలని కోరుకుంటే ఆయన్ని ఇలా అవమానించడం సరికాదని మరికొందరు అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు అంబటి రాంబాబు పవన్ సినిమాలపై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అప్పట్లో రిలీజైన భీమ్లా నాయక్, బ్రో సినిమాలకు మీడియా సాక్షిగా రివ్యూ చెప్పిన అంబటి రాంబాబు.. అవి ఫ్లాప్ సినిమాలని తేల్చేశారు. అలాంటిది ఇప్పుడు పవన్ కళ్యాణ్ అధికారంలో ఉండటంతో ఆయన్ని కాకా పట్టేందుకు అంబటి రాంబాబు ఇలాంటి ట్వీట్స్ వేస్తున్నారని జన సైనికులు అంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,